తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri | సంపుటి: 2 సంచిక: 171 పేజీలు : 08 | ఆదివారం 06, 2024 వెల: 3 రూ/.

D NEWS



రాజేంద్రప్రసాద్ ఇంట

## తీవ్ర విషాదం

**గుండెపోటుతో కన్నకూతురు మృతి**

2

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్ :**డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల

2

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

- దాదాపు 61 శాతం పోలింగ్ నమోదు
- 90 స్థానాల్లో 1,031 మంది పోటీ



**చండీగఢ్:** హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది.

2



# మూసీ బాధితులకు పూర్తి అండ

- వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం
- రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు
- రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం
- పేదల కోసం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం
- కాకా జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్ల్‌ఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రబుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క

2

రేషన్ కార్డుల జారీపై

## ఓవరి ఛాన్స్

**- రాష్ట్రాలపై సుప్రీంకోర్టు సీరియస్**



**న్యూఢిల్లీ** వలస కార్మికులకు రేషన్ కార్డులు మంజూరు చేయడంపై జరుగుతున్న ఆలస్యంపై సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో ఘాటుగా స్పందించింది. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేసే అంశంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వ్యవహరిస్తున్న తీరుపై అత్యున్నత ధర్మాసనం తీవ్రంగా సీరియస్ అయింది. రేషన్ కార్డులు జారీ చేయాలని వలస

2

నాలుగు కార్పొరేషన్లుగా

## గ్రేటర్ హైదరాబాద్

- హైదరాబాద్ ఒకటి కాదు నాలుగు
- 1 బల్దియా విభజన ఖాయం

2



## కబ్జాదారులకు చట్టబద్ధమైన హెచ్చరిక

**- హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం**



**హైదరాబాద్** హైదరాబాద్‌లో అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా ఇక నుంచి టాప్ గేర్‌లో దూసుకుపోనుంది. ఇప్పటికే చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలపైకి హైడ్రా

2

## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల



- 9.4కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20వేలకోట్లు జమ
- మహారాష్ట్రలో ప్రారంభించిన ప్రధాని మోడీ

**ముంబై :** ప్రధాని నరేంద్ర మోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా వాశింలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నిధుల విడుదలను ప్రారంభించారు. 18వ విడుతలో 9.4కోట్ల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20వేలకోట్లు జమ కానున్నాయి. ఈ సందర్భంగా నమో షెత్కారీ మహాసమ్మాన్ నిధి యోజన సైతం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏటా రూ.6వేల చొప్పున మూడు విడుతల్లో కిసాన్ సమ్మాన్ నిధిని నేరుగా రైతుల ఖాతాల్లో సమ చేస్తున్న విషయం తెలిసిందే. తొలి విడుతలో ఏప్రిల్ జూలై మధ్య.. రెండో విడుతలో ఆగస్టు– నవంబర్.. మూడో విడుతలో డిసెంబర్–మార్చి మధ్య కేంద్రం సాయాన్ని రైతులకు అందిస్తున్నది. ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది. కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించుకోవాలని..

2

# ఎవ్వరిని వదిలిపెట్టేది లేదు

**- కేటీఆర్ సంచలన నిర్ణయం**



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాలు రసవత్తవరంగా మారాయి. హైడ్రా కూల్చివేతలతో పాటు ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. అయితే ఈ గొడలన్నింటి మధ్య రైతుల రుణమాఫీ అంశం మరుగున పడిపోతుండటంతో ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నిరసన దీక్షలు చేపడుతోంది. ఇటు మూసీ, హైడ్రా బాధితులకు అండగా ఉండటంతో పాటుగానే అటు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే శనివారం (అక్టోబర్ 05న) రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రైతు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని

2

## మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు

**బిఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్**



**హైదరాబాద్ :** మూసీ నిర్వాసితులను బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఇవాళ గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా ఇండ్లను కేటాయిస్తుందన్నారు. నిర్వాసితులను ఆగం చేస్తూ.. బీఆర్ఎస్ రాజకీయ ఆక్కసు డ్రామాలడుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతు

2

## దండకారణ్యంలో మావోల శకం ముగిసినట్లేనా.?

2



# రాజేంద్రప్రసాద్ ఇంట్ తీవ్ర విషాదం

**- గుండెపోటుతో కన్నకూతురు మృతి**

**హైదరాబాద్:** సీనియర్ హీరో, విలక్షణ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. రాజేంద్ర ప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో కన్నుమూశారు. కార్డియాక్‌అరెస్ట్ కావడంతో శుక్రవారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. కన్నా కూతురు మరణంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. నటుడిగా ఉన్నత స్థానానికి ఎదిగారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత హీరోగా మారి మెప్పించారు. ఎన్నో అద్భుతమైన సినిమాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. రాజేంద్ర ప్రసాద్ ముక్కుసూటి మనిషి. ఏదైనా మొహం మీదే చెప్పేయడం ఆయన నైజం.. రాజేంద్ర ప్రసాద్ పరసనల్ లైఫ్ గురించి ఎక్కువ మందికి తెలియదు. ఆయన కుటుంబం నుంచి ఎవ్వరూ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టలేదు. అయితే ఆయన కూతురి గురించి గతంలో మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ ఎమోషనల్ అయ్యారు. సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ గా మారింది. ఒక ప్రీరిలీజ్ ఈవెంట్ వేదికగా ఆయన తన కూతురి గురించి మాట్లాడారు. గతంలో బేవార్స్ అనే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ఆ సినిమాలో సుద్దాల అశోక్ తేజ అమ్మపై ఒక పాట రాశారు. దాని గురించి వివరిస్తూ.. అమ్మలేని వాడు కూతురిలో అమ్మను చూసుకుంటాడు.. నా పదేళ్ల వయసులో మా అమ్మ గారు చనిపోయారు. నేను కూడా నా కూతురిలో అమ్మను చూసుకున్నా.. కానీ ఇప్పుడు నాకు నా కూతురికి మాటలు లేవు.. ఆమె ప్రేమించిన వాడితో వెళ్లిపోయింది. ఈ సినిమాలో అమ్మ పాటను తన కూతురిని ఇంటికి పిలిపించి నాలుగుసార్లు వినిపించాను అని అన్నారు. ఇప్పుడు ఆమె అనారోగ్యంతో కన్నుమూయడంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సంఘం ఆద్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాల లో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీపై ఓవరి ఛాన్స్

కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న తర్వాత కూడా వారికి కార్డులు జారీ చేయడంలో ఆలస్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వీటిపై రాష్ట్రాల తీరు ఆందోళనకరమని ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఒక రాష్ట్రం నుంచి పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయడంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నట్లు పేర్కొంది. ఇక ఓపిక నశించిందని తాము ఇచ్చిన ఉత్తర్వులను పాటించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇదే చివరి అవకాశం ఇస్తున్నామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. లేని పక్షంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర హెచ్చరికలు చేసింది. ఈ వ్యవహారంపై నవంబరు 19వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కరోనా మహమ్మారి సమయంలో వలస కార్మికులకు ఎదురైన సమస్యలు, ఇబ్బందులు పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలనే అంశంపై 2020లోనే సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా ఈ-శ్రమ్ పోర్టల్‌లో అప్లై చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లోనే దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే వలస కార్మికులకు రేషన్ కార్డులను జారీ చేయగా మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఆలస్యం చేయడం పట్ల సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

## నాలుగు కార్పొరేషన్లుగా

# గ్రేటర్ హైదరాబాద్

**హైదరాబాద్** హైదరాబాద్ నగర జనాభా కోటిన్నరకు చేరుతోంది. ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్నజనాభా మొత్తాన్ని పరగిణనలోకి తీసుకుంటే కోటిన్నర వరకూ ఉంటారు. ప్రభుత్వం ఇప్పుడు ఔటర్ మొత్తాన్ని గ్రేటర్ పరిదిలోకి తేవాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఇప్పటికే గ్రామాలుగా ఉన్న వాటిని సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. ఇప్పుడు ఆ మున్సిపాలిటీలను కూడా కార్పొరేషన్లుగా మార్చే ప్రణాళికలో ఉన్నారు. ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలో 30 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా చేయాలని ప్రభుత్వం మొదట ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. అయితే అది పరిపాలనా పరంగా సరైన నిర్ణయం అనిపించుకోదన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే అదే సమయంలో ఇలా లెక్కకు మిక్కిలి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఉంచడం కన్నా నాలుగు భాగాలు చేసి, ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ నగరాలుగా నాలుగు కార్పొరేషన్లుగా మారిస్తే మంచిదన్న ఆలోచనకు వచ్చారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటినీ కలిపి ఒకే కార్పొరేషన్‌గా చేయడమా? లేక నాలుగు యూనిట్లుగా నాలుగు కార్పొరేషన్లు చేయడమా? అన్న అంశంపై మేథోమథనం చేశారు. చివరికి నాలుగు కార్పొరేషన్లు బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయాన్ని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత స్పెషలాఫీసర్ల పాలన తెచ్చారు రేవంత్ రెడ్డి. కానీ మున్సిపల్ కార్యవర్గాల పదవీ కాలం పూర్తి కాలేదు. ఇప్పుడున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీ కాలాలు మరో ఏడాది పైనే ఉన్నాయి. అందుకే ఆ పదవీ కాలంపూర్తయిన వెంటనే వాటికి స్పెషలాఫీసర్లను నియమించడం, అన్నింటి పదవీకాలం ముగిసిన తర్వాత విలీన ప్రక్రియను ప్రారంభించాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఇప్పటికే సంకేతాలు వెళ్లాయి. న్యాయపరమైన ఇబ్బందులేవీ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. నగరం చుట్టుపక్కన ఔటర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు కార్పొరేషన్లను తెలంగాణ ఏర్పడిన తర్వాతనే ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడ్డ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు నిధుల పంపిణీలో అసమానతలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. కొన్ని డివిజన్లలో లక్ష మందికిపైగా జనాభా ఉండగా కొన్నింటిలో 30 వేల మంది మాత్రమే ఉన్నారు. హెచ్‌ఎండీఏ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్ పేట్, మీర్ పేట్ కార్పొరేషన్లు ఉన్నాయి. పేరుకే కార్పొరేషన్లు కానీ మున్సిపాలిటీ స్థాయిలో కూడా పనులు చేపట్టలేకపోతున్నారు. గ్రేటర్ సిటీ మొత్తాన్ని నాలుగు కార్పొరేషన్లుగా చేస్తే మౌలిక వసతుల కల్పనకు కేటాయించే నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా కేటాయించే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. సిటీ విస్తరణకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వసతుల కల్పనకు కూడా ఈ నిర్ణయం ఉయోగపడుతోందని అనుకుంటున్నారు. గ్రేటర్ పరిధిలో పెద్దగా బలం లేని కాంగ్రెస్ పార్టీకి ఈ నిర్ణయం రాజకీయంగా కూడా లాభం చేస్తుందని నమ్ముతున్నారు.

# కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

ఇందు కోసం అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కేంద్ర సూచించింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాజీవ్ రంజన్ సింగ్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, మంత్రి సంజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

వెబ్‌కాస్ట్ ద్వారా దేశ వ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన కేంద్రాలు (కెవికెలు), 1 లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లతో సహా దాదాపు 2.5 కోట్ల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పీఎం కిసాన్ నిధుల విడుదల రోజును.. పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్‌గా జరుపుకుంటూ వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పథకం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించి.. తద్వారా వారి జీవనోపాధిని పెంచడానికి ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని 24 ఫిబ్రవరి 2019న ప్రారంభించారు. ఈ పతకం కింద భూమి కలిగిన ప్రతి రైతుకు మూడు సమాన వాయిదాల చొప్పున సంవత్సరానికి రూ. 6,000 అందిస్తోంది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో భాగంగా ఇప్పటి వరకు 18 విడతలు నిధులు పంపిణీ చేయగా.. ఈ మొత్తం రూ. 3.45 లక్షల కోట్లు దాటిందని, దేశ వ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# మూసీ బాధితులకుపూర్తి అండ

కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు.

సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకానే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

## మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు

సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్?మద్దతు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు. కనీసం సన్నవడ్లకు బోనస్ ఇవ్వలేదు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు రైతుల పేరుతో దొంగ ధర్నాలు చేస్తున్నారు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుంది. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ లేదు. వేల ఫామ్‌హౌస్‌లకు ఫ్రీ కరెంట్‌ఇచ్చిన కేసీఆర్ పేదల బాగు కోసం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి. సామాజిక న్యాయానికి కాంగ్రెస్? కేరాఫ్?అడ్రస్. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది' అని మంత్రి సీతక్క అన్నారు. గడ్డ అన్నారం మార్కెట్?కు మంచి పేరు ఉందని, నూతన పాలకవర్గం కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై ్ ÷ట్?చేసిన చిలుక మధుసూదన్?రెడ్డి చైర్మన్?పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.

# ఎవ్వరిని వదిలిపెట్టేది లేదు

కీలక వ్యాఖ్యలు చేశారు.అధికారం వచ్చిన వెంటనే మొదటి సంతకం రైతు రుణమాఫీ ఫైలు మీద పెడతానంటూ ఊదరగొట్టి.. తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడిస్తాం అప్పుడిస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఆలస్యమైన పూర్తిగా చేశారా అంటే అదీ లేదని..10 నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తిగా చేయలేదని ఆరోపించారు. అవే కాకుండా రైతు బోనస్ పేరుతో రూ.500 ఇస్తామని చెప్పారని రైతు భరోసా పేరిట ఏటా రూ.15 వేలు ఇస్తామని మాట ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు ఆ రైతు బంధు లేదూ రైతు భరోసా లేకుండా చేశారని మండిపడ్డారు.రుణమాఫీ చేసేందుకు డబ్బులు లేవని చెప్తున్న సీఎం రేవంత్ రెడ్డి లక్షన్నర కోట్లతో మూసీని ప్రక్షాళన చేసేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. ఎన్నికల వేళ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే అందులో కమీషన్లు రావని మూసీ ప్రాజెక్టు అయితే కోట్లకు కోట్లు దోచుకోవచ్చని ఇది మొదలుపెడుతున్నారని ఆరోపించారు. ఉన్న సిటీని పట్టించుకోకుండా ఇప్పుడు కొత్తగా ఫ్యూచర్ సిటీ కడతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మరోవైపు మూసీలోని కంపు అంతా సీఎం రేవంత్ రెడ్డి నోట్లోనే ఉందని కేటీఆర్ ఘాటు వ్యఖ్యలు చేశారు. తన మీద అడ్డగోలుగా మాట్లాడిన మంత్రి కొండా సురేఖను వదిలిపెట్టనని కేటీఆర్ చెప్పుకొచ్చారు. క్రిమినల్ కేసుతో పాటు పరువునష్టం దావా కూడా వేస్తానని తెలిపారు. ఇక.. సీఎం రేవంత్ రెడ్డి మీద కూడా పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ చెప్పుకొచ్చారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నారని ఏది మాట్లాడినా వదిలేశామని ఇప్పుడు మాత్రం వదిలేది లేదన్నారు. తప్పు చేయని వారి గురించి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడతామంటే అస్సలు ఊరుకునేది లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీనే ఏం చేసుకుంటావో చేసుకో అన్నామని ఈ చిట్టి నాయుడు ఎంత అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరోవైపు సబితా ఇంద్రారెడ్డి ఫాంహౌస్‌లు ఎక్కడ ఉన్నాయో చెప్తే తామే కూలగొడుతామని కేటీఆర్ అడిగారు. బీఆర్ఎస్ నేతల ఇళ్లు కూలగొడితేనే రేవంత్ రెడ్డి కడుపు మంట చల్లారుతుందంటే చెప్పాలని వాటిని తామే కూల్చుకుంటామని కానీ పేదల ఇళ్లను వదిలిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. మూసీ బాధితుల గోస చూస్తుంటే బాధ అనిపిస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ పక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్‌లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషణ్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

## కబ్జాదారులకు చట్టబద్ధమైన హెచ్చరిక

బుల్డోజర్లు దూసుకెళ్లి నేలమట్టం చేయగా ఇప్పుడు ఆ హైడ్రాకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ మున్సిపల్ చట్టంలో మార్పులు చేసింది. ఈ క్రమంలోనే హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు శనివారం (అక్టోబర్ 05న) రోజున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. అంతకుముందు హైడ్రా ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ పలు సందేహాలు వ్యక్తం చేయగా పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేశారు. దీంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హైడ్రా ఆర్డినెన్స్‌కు ఆమోద ముద్ర వేశారు. జీహెచ్‌ఎంసీ చట్టంలో సవరణకు గవర్నర్ జిష్ణుదేవ్ ఆమోదం తెలపగా ఇప్పటికే అమల్లో ఉన్న చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని పనులకు చట్టబద్ధత లభించినట్టయింది. కాగా ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి చట్టం చేయనున్నారు. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా మారనుంది.ం

అయితే హైదరాబాద్ పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కాపాడటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రాను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జులై 19వ తేదీన ఈ హైడ్రాను జీవో నెంబర్ 99 ద్వారా ఏర్పాటు చేశారు. ఈ జీవో నెంబర్ 99 ప్రకారం రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో పరిధిలో ఓఆర్‌ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చింది ప్రభుత్వం. ఆ తర్వాత హైడ్రాకు క్రమంగా అధికారాలను పెంచుకుంటూ వచ్చింది. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతో పాటు సిబ్బందిని కూడా అదే స్థాయిలో నియమించాలని నిర్ణయించింది. ఈమేరకు 169 మంది అధికారులను నియమించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే హైడ్రా చేపట్టిన కూల్చివేతల నేపథ్యంలో చాలా మంది బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైడ్రాకు ఉన్నత న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. ఏకంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ధర్మాసనం ప్రశ్నించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే హైడ్రాకు ఆర్డినెన్స్‌కు గవర్నర్ కూడా ఆమోదించటంతో ఇకపై హైడ్రా మరింత దూకుడు ప్రదర్శించనుంది.

## దండకారణ్యంలో మావోల శకం ముగిసినట్లేనా.?

**హైదరాబాద్** మావోయిస్టు పార్టీ వార్షికోత్సవ వేళ అన్నలకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. అబూజ్ మాడ్ లో దాదాపు 37 మంది మావోయిస్టులు ఎన్ కౌంటర్ లో చనిపోయారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం చేస్తోన్న దాడుల్లో మావోయిస్టులు మరో దఫా తమ క్యాడర్ ను కోల్పోయారు. అయితే సంబాల కేశవరావు, తక్కెళ్ల పల్లి వాసుదేవరావు వంటి కీలక మావోయిస్టు నేతలు ఈ ఎన్కౌంటర్ లో చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీని మీద ఇప్పటి దాకా చత్తీస్ ఘడ్ పోలీసుల నుండి ఎలాంటి ప్రకటన రాలేదు. అదే జరిగితే మావోయస్టులకు పెద్ద దెబ్బగానే చెప్పవచ్చు.

### రెడ్ కారిడార్ లో పట్టు కోల్పోయిన మావోయిస్టు పార్టీ...

రెడ్ కారిడార్ పేరుతో మావోయిస్టులు గత కొన్నేళ్లుగా తమ బలాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెడ్ కారిడార్ నే కాంపాక్ట్ జోన్ రివెల్యూషనరీ జోన్ గా మావోలు పిలుచుకుంటారు. అంటే 10 రాష్ట్రాల్లో దాదాపు 70కి పైగా జిల్లాల్లో విస్తరించి ఉంది.

### రెడ్ కారిడార్ రాష్ట్రాలు - ఆ జిల్లాల సంఖ్య

| | | |
|---|---|---|
| 1. ఛత్తీస్‌గఢ్ | - | 13 జిల్లాలు |
| 2. ఒడిషా | | 10 జిల్లాలు |
| 3. మహారాష్ట్ర | - | 02 జిల్లాలు |
| 4. జార?ండ్ | - | 16 జిల్లాలు |
| 5. బీహార్ | - | 10 జిల్లాలు |
| 6. పశ్చిమ బెంగాల్ | - | 01 జిల్లా |
| 7 ఆంధ్రప్రదేశ్ | - | 05 జిల్లాలు |
| 8. తెలంగాణ | - | 06 జిల్లాలు |
| 9. కేరళ | - | 03 జిల్లాలు |
| 10. మధ్యప్రదేశ్ | - | 03 జిల్లాలు |

### ఏపీ, తెలంగాణలో అక్కడ ప్రభావం

తెలంగాణ లో రెడ్ కారిడార్ గా మావోయిస్టులు చెప్పుకుంటున్న ఆరు జిల్లాలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీం ఆసీఫాబాద్, ఆదిలాబాద్ లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి. అయితే ఈ రెడ్ కారిడార్ 70 జిల్లాల్లో ఉన్నట్లు చెప్పుకున్నా వాస్తవ పరిస్థితి చూస్తే, మావోయిస్టు పార్టీ 2014 నాటికే 200 జిల్లాల్లో తన ప్రభావాన్ని చూపుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కల్లో తెలింది. ఇంతలా తన ప్రాబల్యాన్ని చాటుకునేందుకు గత కొద్ది కాలంగా మావోయిస్టు పార్టీ ప్రయత్నం చేస్తోంటే మరో వైపు కేంద్ర ప్రభుత్వం ఎక్కడిక్కడ మావోలకు చెక్ పెట్టుకుంటూ వస్తోంది.

### ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్ పేరుతో పెద్ద ఎత్తున మావోయిస్టులను ఎన్ కౌంటర్లు లేదా లొంగిపోయేలా చేయడం ద్వారా కేంద్రం తన బలాన్ని చాటుతోంది. అయితే పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఎన్ కౌంటర్లలో ప్రాణాలు కోల్పోతున్నారు. 2026 నాటికి దేశంలో తుపాకి పట్టుకుని ఎర్రజెండా మోసే మావోయిస్టు పార్టీని లేకుండా చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఆపరేష్ కగార్ ను చేపట్టారు. తాము తొలి సారి అధికారంలోకి వచ్చిన 2014 లో నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య 200 ఉంటే దాన్ని 2024 సెప్టెంబర్ నెల నాటికి 43 జిల్లాలకు పరిమితం చేశామని అమిత్ షా ప్రకటన చేయడం మావోలకు ఎలాంటి ఎదురు దెబ్బలు తగిలాయో అర్థం చేసుకోవచ్చు. కేంద్రం లెక్కల ప్రకారం 2024 జనవరి నాటికి 700 మావోయస్టులను ఎన్ కౌంటర్లో నిర్మాలిచండమో, లేదా వారిని ఆయుధాలు వదిలి జన జీవన స్రవంతిలో కలిసేలా లొంగదీయడమో జరిగిందని తెలుస్తోంది. ఆపరేషన్ కగార్ చేపట్టిన నాటి నుండి మావోయిస్టు పార్టీ కొంత ఆత్మరక్షణ దోరణితో ఉన్నా, కేంద్ర బలగాలు వారిని వెంటాడుతూనే ఉన్నాయి.

### దండకారణ్యం - అబుజా మాడ్ లకే పరిమితమయిన మావోలు

రెడ్ కారిడార్ లో మావోయిస్టు పార్టీల ప్రాబల్యం క్రమంగా తగ్గుతూ ఇప్పుడు వారి సేప్ జోన్ గా ఉన్న అబుజ్ మాడ్, దండకారణ్యంలోను తూపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర బలగాలు ఏకంగా వారి సేఫ్ జోన్లలోకి ప్రవేశించింది. గతంలో మావోయిస్టుల సమస్యను అప్పటి కేంద్ర ప్రభుత్వాలు ఓ శాంతిభద్రత సమస్యగా భావించేవి. స్టేట్ లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పనిగా కేంద్రం వదిలేసేది. కాని మావోయిస్టుల ప్రభావం పెరగడం ఒక రాష్ట్రంలో మావోలు తమ కార్యకలాపాలు సాగించి పక్క రాష్ట్రంలో తలదాచుకోవడం వంటి సంఘటనలతో వారిని అదుపు చేయాలంటే సమన్వయం అవసరం అని అన్ని రాష్ట్రాలు భావించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మావోయిస్టుల కార్యకలాపాలను ఇక్కడి పోలీసులు నిర్ధాక్షిణ్యంగా అణిచివేయడం, నిరంతర నిఘాను పెంచడం, నక్సల్స్ ను అణిచివేసేందుకు గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక శిక్షణ పొందిన దళాలను ఏర్పాటు యడం, ఏ ప్రభుత్వం వచ్చినా పోలీసులు మావోయిస్టులపైన, వారి సానుభూతి పరులపైన ఉక్కుపాదం మోపడం వంటి చర్యలతో మావోయిస్టులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తమ కార్యకలపాలు తగ్గించి ఛత్తీస్ ఘడ్, ఒడిశా, మహారాష్ట్రకు సరిహద్దులు దాటి వెళ్లిపోవడం జరిగింది. అప్పడప్పుడు తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించినా ఒకప్పటితో పోల్చితే వారి కార్యక్రమాలు చాలా తగ్గిపోయాయి. అదే రీతిలో తెలంగాణ ,ఏపీ సరిహద్దు రాష్ట్రాల్లో వారి కదలికలు పెరిగాయి. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయ లోపంతో మావోయిస్టు పార్టీ యధేచ్ఛగా తన టార్గెట్స్ ను పూర్తి చేసే పరిస్థితులు ఉన్నయి. దీంతో ఆయా రాష్ట్రాల ఇంటలిజెన్స్, ప్రభుత్వాల నివేదికతో లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం ను అంతం చేయాలంటే కేంద్రమే రంగంలోకి దిగాలని, మావోయిస్టు పార్టీపై ఓ విధాన నిర్ణయం తీసుకోవాలన్న ఆలోచనకు వచ్చింది. దీంతో కేంద్ర ప్రభుత్వమే మావోల అణివేతకు కార్యాచరణ ప్రారంభించింది. అందులో భాగంగానే ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ కగార్ పుట్టుకొచ్చాయి. అప్పటి నుండి మావోయిస్టు పార్టీకి పుట్టెడు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఒక్కో జిల్లా నుండి మావోలను దూరం చేస్తూ వారి ప్రభావాన్ని కేంద్ర బలగాలు తగ్గిస్తూ వచ్చాయి.దండకారణ్యం అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించింది. దండ అంటే శిక్ష అని, కారణ్యం అంటే అరణ్యం, అటవీ ప్రాంతమని అర్థం వస్తుంది. ఈ దండ కారణ్యం దాదాపు 60 వేల చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా రాష్ట్రాల మధ్య విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం. ఈ ప్రాంతం అంతా దట్టమైన అడవులు, పర్వతాలు, సెలయేర్లతో నిండిన ప్రాంతం. ఆదివాసీ గిరిజనులు నివసించే ప్రాంతం. ఈ దండకారణ్యాన్ని తమ బేస్ గా చేసుకుని మావోయిస్టు పార్టీ పని చ స్తోంది. ప్రభుత్వంపై అసంతృప్తి ఉన్న గిరిజనులే వీరికి ప్రధాన మద్దతు దారులు. ఓ రకంగా చెప్పాలంటే జన చేతన సర్కార్ పేరుతో సమాతంర ప్రభుత్వాన్ని ఈ దండకారణ్యంలో మావోయిస్టులు నడిపారు. విద్య, వైద్యం, గిరిజనులకు అవసరమైన ఆహర పంపిణీ వంటి పనులను చేపట్టారు. అంటే మావోయిస్టులు ఈ దండకారణ్యంలో ఏ రకమైన సాధికారిత కలిగి ఉన్నారో మనం అర్థం చేసుకోవచ్చు. మావో దళాలు మిలటరీ శిక్షణ కోసం, ఆయా ప్రాంతాల్లో చ్టెపట్టే కార్యక్రమాల ప్రణాళిక రచన, ఆయుధ సామగ్రి డంపులఏర్పాటు వంటి వాటికి దండకారణ్యాన్ని వాడుకుంటోంది. ఓరకంగా చెప్పాలంటే మావోలకు దండకారణ్యం ఓ అతి పెద్ద సేఫ్ జోన్.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

## తెలంగాణ రౌండప్

ఆదివారం - 6 అక్టోబర్ 2024 - పేజీలు

# అమ్మవారి వైభవం.. భక్తుల పరవశం






**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షర గళం) :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అన్నపూర్ణదేవి, లలిత త్రిపుర సుందరిగా వివిధ రూపాల్లో అమ్మవారు శనివారం ఆయా చోట్ల దర్శనమిచ్చారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తిని చాటుకున్నారు. మండల వ్యాప్తంగా మండపాల్లో కొలువైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. జాతీయ బీసీ మాజీ కమిషన్ మెంబెర్ తల్లోజు ఆచారి ముఖ్య అతిధులుగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ఆచారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మెన్ గుర్రం కేశవులు, రామ్ రెడ్డి మరియు అర్చకులు శ్రీనయ్య శర్మ, గిరి శర్మ, ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్, ఆర్యవైశ్య నాయకులు బిక్కుమాండ్ల నర్సింహా, పాపిశెట్టి రాము, కృష్ణయ్య, రమేష్, సిద్దు, బొజ్జ నర్సింహా, జూలూరి నర్సింహా, సుమన్, శ్రీనివాస్, సురేందర్, సామల కృష్ణయ్య, అశోక్, అరవింద్, ఆనంద్, ప్రదీప్ తదితరులున్నారు. దుర్గమాత పూజల్లో పాపిశెట్టి దంపతులు దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని సుర సముద్రం కట్టపై కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి శ్వేత రాము దంపతులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాపిశెట్టి కౌసల్య కుమారస్వామి, పాపిశెట్టి కళ్యాణి అరవింద్ మరియు కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు ముక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, గంజి వెంకటేష్, చెన్నం శెట్టి మల్లేష్, శ్రీకాంత్, కొప్పు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శరన్నవరాత్రి పూజలు

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లిలో దుర్గ మాత కమిటీ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో శనివారం అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. అధ్యక్షులు గబ్బర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు దొడ్డు మల్లేష్, శివాజీ యాదవ్, శ్రీను, అరుణ్ కుమార్, మనీ యాదవ్, హరీష్, శివ, చింటూ, శివ యాదవ్ పాల్గొన్నారు.

## కేపీహెచ్బీ లో ఘనంగా

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు




**కూకట్ పల్లి, అక్టోబర్ 05, (అక్షర గళం) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేపీహెచ్ బీ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఆయన సతిమణి శేరి మమతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నృత్య కళాకారులకు ప్రోత్సహకాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జార్జ్, హార్బర్, రాజేష్ గౌడ్, లక్ష్మి, రేష్మ, మేకల మైకల్, ప్రవీణ్ కుమార్, నలినీకాంత్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీకాంత్ గుప్తా, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, ఆర్కే మనీ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాక జయంతి వేడుకలు

## చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి




**కీసర,అక్టోబర్ 05,(అక్షర గళం) :**స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి కాకా 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి కాక చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ...పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నిరుపేదలకు నిలువ నీడను కల్పించి వారి జీవితాలలో వెలుగును నింపిన మహనీయులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, పురపాలక మేనేజర్ కే.చంద్రశేఖర్,పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి

# జయంతి వేడుకలు

**కోరుట్ల** బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఇల్లు లేని నిరుపేదలకు గూడును చూపించిన దళిత నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వెంకటస్వామి చిత్రపటానికి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకట స్వామి గూడు లేని నిరుపేదల కోసం వారి గూడు కోసం పోరాడి, గుడిసెలను వేయించి ఆయన ఇంటి పేరే గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారన్నారు. కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, జీవితాంతం పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి వెంకటస్వామి అన్నారు. ఆయన ఐదుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కి ఎంతో పేరు తెచ్చారు.ఆయన ఏ పదవి చేపట్టిన ఏ పదవికైనా వన్నె తెచ్చారని అన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఘనత వెంకట స్వామికి దక్కుతుందన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ కాకా పిలుచుకునే వారని, ఆయనను ఎంతగానో గౌరవించే వారిని అన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలువురికి పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బలిజ పద్మా , మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గంధం గంగాధర్ , బద్ది సుజాత మురళి ,సంఘ రాష్ట్ర నాయకులు , ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ , పసుల రాంప్రసాద్, సిరికొండ (పోతారం) రాములు, సామల వేణుగోపాల్, పసుల చిన్నయ్య, గురు మంతుల నారాయణ, మారంపల్లి నరసయ్య, బలిజ శివ ప్రసాద్, పలువురు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెదవేగి మండలంలో ఎమ్మెల్యే చింతమనేనితో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటన

**ఏలూరు:** పరిశోధనా ఫలాలు రైతులకు అందినప్పుడే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం లక్ష్మీపురం ఎం.ఆర్.సి కాలనీలోని ఆయిల్ ఫామ్ రీసెర్చ్ సెంటర్ ను శనివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సందర్శించారు. రీసెర్చ్ సెంటర్ లోని సమావేశ మందిరంలో శాస్త్రవేత్తలతో ఎంపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. రీసెర్చ్ సెంటర్ ద్వారా చేపట్టిన ప్రయోగాలను శాస్త్రవేత్తలు వివరించారు. అన్నదాతలకు ప్రయోజనాలు కలిగించే ప్రతిపాదనలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు రావటం లేదని తాను ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసినప్పుడు చెప్పారని ఎంపీ శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని రీసెర్చ్ సెంటర్ దృష్టిలో పెట్టుకొని రైతన్నలకు మేలు జరిగే ఏ అంశమైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ఎంపీ సూచించారు. ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న రైతులకు తాను అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. తాజాగా కోకో రైతులకు సంబంధించి సమస్యను మొట్టమొదటిసారి తానే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు వెల్లడించారు..

## రాయితీపై శనగ విత్తనాల పంపిణీ

**సి.బెళగల్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రబీ సీజన్ కి సంబంధించి రాయితీపై శనగ విత్తనాలు మండలంలోని రైతు సేవ కేంద్రాలకు చేరుకున్నాయని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ తెలిపారు. అనంతరం శనగ విత్తనాలు ఒక క్వింటం పూర్తి ధర 9400/-రూపాయలు, ప్రభుత్వము 25% సబ్సిడీతో రైతులకు ఒక క్వింటం 7050/- రూపాయల చొప్పున ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క ఒక శనగ సంచి 20 కేజీల చొప్పున ఉంటుంది, ఒక శనగ సంచి ధర 1410/-రూపాయలు ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. అదేవిధంగా రబీ సీజన్లో సాగు చేయవలసిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్ర ఇన్చార్జిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో

# ఒకరిగా నిలిచిన కాకా

- మంథనిలో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మంథని** దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో గడ్డం వెంకటస్వామి (కాకా) ఒకరని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాక చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలకల ప్రవీణ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ లు మాట్లాడుతూ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వెంకటస్వామి అనుబంధం ఎనలేనిదని, ఎన్నో పోరాటాలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో వారి యొక్క సేవలను అందించారనీ అన్నారు.ఆ కాలంలో ఎఫ్సీఐ, సింగరేణి కంపెనీలు నష్టాల్లో కూరుకుపోతున్న సమయంలో కేంద్రంతో మాట్లాడి సంస్థలను కాపాడిన ఘనత కాక వెంకట స్వామి దన్నారు.20 ఏండ్లు నిండకుండానే ఉద్యమం సాగించారనీ నిజాం వ్యతిరేక పోరాటంలో కాకా వెంకటస్వామి జైలుకెళ్ళారు. ఇలాంటి పట్టుదలే తెలంగాణ ఉద్యమం ఆయన్ని తిరుగులేని నేతగా మార్చిందన్నారు.భవన నిర్మాణ కూలీగా, ఉద్యమకారుడిగా మొదలైన కాకా వెంకటస్వామి ప్రస్థానం... పేదలు, కార్మికుల నాయకుడిగా ఆ తరువాత ఎంపీగా, కేంద్ర మంత్రిగా జాతీయ స్థాయికి చేరిందని తెలిపారు. మెట్రిక్ మాత్రమే చదివిన ఆయనకు జీవితం నేర్పిన అనుభవమే అంతర్జాతీయ స్థాయిలో కార్మికుల తరపున ప్రసంగించే స్థాయికి తీసుకెళ్లిందని,స్వాతంత్ర్యోద్యమం నుంచి తెలంగాణ సాధన ఉద్యమం దాకా అన్నింటిలోనూ పాల్గొన్న కాకా దేశంలోనే సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరిగా నిలిచారన్నారు.

# సుమిత్ర జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబురాలు



అక్షర గళం, చేర్యాల, అక్టోబర్ 05: స్థానిక చేర్యాల పట్టణంలోని సుమిత్ర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బేజాడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఈరోజు విద్యార్థులు కుల,మతాలకు అతీతంగా ఆటపాటలతో, ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తిరుపతి రెడ్డి , ఉపన్యాస కులు ,విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## జామా మస్జిద్ ఆస్తుల లెక్క పత్రాలు అందివ్వాలని వినతి



**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షర గళం) :** ఆమనగల్లు పట్టణంలోని అతి పురాతనమైన జామా మస్జిద్ (మస్జీద్ కుతుబ్ షాహీ)కి చెందిన ఆస్తులకు సంబంధించి లెక్కపత్రాలను బాధ్యులకు అందించిన మరుక్షణమే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కోరుతూ పట్టణానికి చెందిన ముస్లింలు జామ మస్జిద్ ఇమామ్ అబ్దుల్ వహీద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మజీద్ కు సంబంధించి హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పక్కన విలువైన దుకాణ సముదాయాలు కలిగి ఉన్నాయని దీనికి సంబంధించి గత కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు అద్దెకు తీసుకొని సమయానికి అద్దె చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. అదేవిధంగా మస్జిద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని మజీద్ కు సంబంధించి, దుకాణ సముదాయాలకు లెక్క పత్రాలు పూర్తిగా అందించిన వెంటనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎండి జహంగీర్, అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, షేక్ అలీ, షేక్ మహమూద్, షేక్ హమీద్, అబ్దుల్ ఖాదర్, ఎం ఏ ఖలీల్, రహీం, కరీం, అబ్దుల్ పాషా, వహీద్, అబ్దుల్ వహీద్, సాదిక్, మహబూబ్ అలీ, జలాల్, అబ్దుల్ రఫీ, సమీవుల్లా, జహంగీర్, జావిద్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**కడ్తాల్, అక్టోబర్ 05 ( అక్షర గళం ) :** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ మోతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. శనివారం విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే గానుగు మర్ల తండా కు చేరుకొని మోతీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి మోతి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, చందు, నాయకులు సూర్య, కిషన్, రవి, మహేష్, చందర్, అంజి, జగన్, దేవుల, లక్ష్మణ్, నవీన్, దేశీయ, బాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు తహశీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం





**కడ్తాల్, అక్టోబర్ 05 ( అక్షర గళం ) :** కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ నూతన కార్యాలయ భవనం సోమవారం ప్రారంభించేందుకు రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్యాలయం ప్రారంభించేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.

# 108లో ప్రసవాలు-తల్లులు బిడ్డల క్షేమం

**- ఒకే రాత్రి అంబులెన్స్ లో మూడు సాధారణ కాన్పులు**

**- 108 సిబ్బందికి అభినందించిన వైద్యాధికారులు**





**అమనగల్లు, అక్టోబర్ 05 (అక్షర గళం) :** 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడటమే కాదు పురిటి నొప్పులతో ఉన్న గర్భవతికి కాన్పు కూడా చేసి పసిగుడ్డుకు లోకాన్ని కూడా చూపించడంతో మానవత్వాన్ని చాటారు. ఆమనగల్లుకు చెందిన ప్రేమలత పురటి నొప్పులు రావడంతో ఆమె కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్‌లో ఎక్కించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసువెళ్తున్న క్రమంలో నొప్పులు తీవ్ర కావడంతో అంబులెన్స్‌లోనే నార్మల్ డెలవరీ చేశారు. ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆ తర్వాత తల్లీబిడ్డలను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా విఠయిపల్లికి చెందిన దివ్య పురటి నొప్పులు ఉండటంతో హైదరాబాద్ తీసుకెళ్తుండగా కందుకూరు దగ్గర ఒక బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలను కందుకూరు పి.ఎచ్.సి హాస్పిటల్ చేర్పించారు. అలాగే కడ్తాల మండలం గానుగుమర్ల తండాకు చెందిన అఖిల పడినప్పుడు బాధపడుతుండగా హైదరాబాద్ లోని కోటి హాస్పిటల్ వెళుతుంటే మార్గమధ్యలో మగ బిడ్డకు అంబులెన్స్ లో జన్మనిచ్చింది. ఈ మేరకు ఈఎంటి రమేష్, పైలట్ చంద్రశేఖర్ లను ఆయా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతిరూపం

**- తీరొక్క పూలతో సంబరాలు - జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు**






**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షర గళం) :** తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ పండుగ అని ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి శ్వేతా రాము అన్నారు. రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు ఆడిపాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాపిశెట్టి శ్వేతా రాము మాట్లాడుతూ.. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు, అధ్యాపకులు కృష్ణయ్య, వెంకటయ్య, జైపాల్, పర్వతాలు, లక్ష్మన్న, విష్ణు, రవి, అలివేలు, నాగమణి, సంతోష్ కుమార్, బోధనేతర సిబ్బంది శేఖర్, కిరణ్ రాజు, వేణు సుశీలమ్మ పాల్గొన్నారు.

## మైసిగండిలో కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాలు



**కడ్తాల్, అక్టోబర్ 05 ( అక్షర గళం ) :** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. స్థానికంగా




శివాలయ, రామాలయ దేవస్థానంలో గాయత్రీ దేవిగా అమ్మవారు బక్తులకు దర్శనమిచ్చారు. నేడు భవానీదేవి, 7న లలితా త్రిపుర సుందరిదేవి, 8న మహాలక్ష్మీదేవి, 9న సరస్వతిదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసుర మర్దిని, 12న శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## దమ్మాయిగూడ లో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు

**చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్**



**కీసర, అక్టోబర్ 05,(అక్షర గళం) :** మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతిని పురస్కరించుకొని దమ్మాయిగూడ పురపాలక సంఘం కార్యాలయం ప్రాంగణంలో శనివారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జి.వెంకటస్వామి కాకా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు.తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, పురపాలక కమిషనర్ ఎ.నాగమణి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్ రెడ్డి**



**కడ్తాల్, అక్టోబర్ 05 ( అక్షర గళం ) :** కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు బీఖ్యా నాయక్, చేగూరి వెంకటేష్, జహంగీర్, హన్మ నాయక్ తో కలసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్, హరీష్ రావు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులకు అధికారం లేదనే అక్కస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనపై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరాదరణమైన ఆరోపణలు చేస్తు రైతులపై కపటప్రేమ చూపిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకొని ఒక లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. అదేవిధంగా ఇచ్చిన హామీలు చాలావరకు నెరవేర్చకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా సరిగా పేదలకు అందలేదనే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఐకమత్యంతో సాగనంపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోని ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా, 500 రూపాయలకు సిలిండర్ గ్యాస్, వడ్లకు 500 బొనసు, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్ మరియు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులందరికీ త్వరలోనే రెండు లక్షలు మరియు రెండు లక్షలకు పైగా ఉన్నా రుణమాఫీ మొత్తం పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ యొక్క రైతులందరికీ బ్యాంకులలో పేర్లు సవరణల వల్ల, మరియు కుటుంబ నిర్ధారణ వల్ల మాఫీ కాలేదని అన్నారు. ఈ య్నొక్క అంశాలని రైతులందరూ అర్థం చేసుకున్నారని, కానీ వారందరినీ రెచ్చగొట్టి కాలం గడుపుతున్నారని విమర్శించారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కష్టమైనా సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తామని తెలిపారు. ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని రైతులు అధైర్య పడొద్దని కోరారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రూ.25 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. మరో 25 వేల కోట్లు రైతుల ఖాతాలోకి రావాల్సినవి ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని, ఇదీ ప్రజాపాలనతో ప్రజలతో భాగస్వామ్యంతో వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఈరెడ్డి యాదగిరి రెడ్డి, మంకీ మహేష్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కరోళ్ల రమేష్, మోగిళ్ల మహేష్, గండికోట మహేందర్, ఏరోళ్ళ మహేష్, మధు, విజేందర్ మరియు తదితరులు ఉన్నారు.

## రాజపల్లి గ్రామంలో యువకుని హత్య

**- కుటుంబ సభ్యుల పాత్ర పై అనుమానం**

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**హుజురాబాద్** హుజురాబాద్ మండల కేంద్రంలోని రాజుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన నోముల రాజు (30) అనుమాన స్థితిలో హత్య చేయబడ్డాడు.శుక్రవారం రోజున నోముల చంద్రయ్య, ఎల్లమ్మ తన కుమారుడు ఇంకా లేవలేదని ఇంటి వద్దకు వెళ్లి చుట్టుపక్కల వారికి తెలియజేశారు.వారు ఇంటికి వెళ్లి చూడగా రాజు చనిపోయి ఉన్నాడు. పోలీసులకు సమాచారం చేరవేసినారు. ఏసీపి శ్రీనివాస్ జి, టౌన్ సిఐ తిరుమల గౌడ్, ఎస్సై యూనస్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి రాజు హత్యకు గురైనట్లు అనుమానం వచ్చి అంచంపై పడి ఉన్న మృతుడి నుతిటి పై బలమైన ఆయుధంతో కొట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. మంచం చుట్టూ రక్తం మరకలు గమనించిన పోలీసులు మృతిని తల్లిదండ్రులు వారి తమ్ముడుని పోలీసులుఅదుపులోకి తీసుకున్నారు. మృతుడు కొన్ని రోజుల నుండి తల్లిదండ్రులతో గొడవపడుతుండేవాడని గ్రామస్తులు తెలియజేశారు. మృతుని తమ్ముడు నోముల అంజి హైదరాబాదులో కారు నడుపుకుంటూ జీవిస్తున్నాడు. గత నాలుగు రోజుల నుండి రాజ పల్లె గ్రామంలో ఇంటి వద్ద ఉంటున్నాడ అని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బతుకమ్మ మీద ఆంక్షలు దుర్మార్గం

**- బీజేపీ మహిళా మోర్చా నేత డాక్టర్ శిల్పారెడ్డి**

**హైదరాబాద్ :** బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాతబస్తీలో ప్రశాంత వాతావరణంలో, అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించి, ద్వేషం చూపించడాన్ని మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసు వ్యవస్థ ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారిందనడానికి ఇదే నిదర్శనం. మహిళలకు అలవిగాని హామీలిచ్చి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలను పక్కనపెట్టడం తెలంగాణ సంస్కృతిని, మహిళాలోకాన్ని అవమానించడమేనని అన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సాకుగా చూపి, రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోకుండా ఆంక్షలు విధించడం దుర్మార్గమైన చర్య. తెలంగాణ పోరాట చరిత్రను తప్పుదోవ పట్టించేలా, సంస్కృతిని కించపరిచేలా కుట్ర జరుగుతోంది. అసలు హిందూ పండుగలంటే ఎందుకింత కడుపు మంటనో స్పష్టం చేయాలి. పాతబస్తీ పాకిస్తాన్ లోనో, బంగ్లాదేశ్ లోనో లేదనే విషయం గుర్తెరగాలని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# టీ 20కు పక్కా ఏర్పాట్లు

**హైదరాబాద్ :** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో త్వరలో జరగనున్న టీ 20 క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప్పల్ స్టేడియంలో డీసీపీలు, ఏసీపీలు, జీహెచ్ఎంసీ, ఫైర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికార్లతోపాటు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్లు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వాహక బృందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ మల్కాజ్ గిరి పద్మజ, హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్రావు, హెచ్‌సీఏ వైస్ ప్రెసిడెంట్ దల్జీర్ సింగ్, డీసీపీ ఎస్బీ కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, అడిషనల్ డీసీపీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గించండి

**తిరుమల :** తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని ;చంద్రబాబు హితవు పలికారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికకు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికకు రూపొందించాలన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు.

దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు చంద్రబాబు. ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఏడు పథకాలకు ఒకటే కార్డు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన్ స్టేట్ వన్ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఓ వైపు ఈ సర్వేలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు కార్డు ఎలా ఉండాలనే విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది కూడా ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఆధార్ కార్డు మాదిరిగానే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందని అంటున్నారు. తెలంగాణలో తీసుకొస్తున్న ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబానికి చెందిన సభ్యుల వివరాలు ఉంటాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క యునిక్ నెంబర్ ఉంటుంది. అన్నీ కలిపి చూపించేలా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ఫ్యామిలీకి వస్తున్న పథకాలు, ఏ పథకానికి అర్హులో, రేషన్ కార్డు ఉందా లేదా అనే వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. కార్డు రూపకల్పనతోపాటు, లోటు పాట్లు తెలుసుకునేందుకు తెలంగాణ అధికారులు వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ నేతృత్వంలో అధికారుల బృందం ఈ పరిశీలన చేసింది. హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటకలో ఈ టీం పర్యటించింది. అక్కడ అమలులో ఉన్న డిజిటల్ కార్డు విధానాన్ని గమనించింది. లోటుపాట్లు తెలుసుకుంది. ఇక్కడ అమలు చేయాల్సిన విధానం గురించి అంచనాకు వచ్చింది. దీనిపై సీఎంకు ఓ నివేదిక కూడా సమర్పించింది. వన్ ఫ్యామిలీ వన్ డిజిటల్ కార్డు విధానంపై గత పది పదిహేను రోజులుగా సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారు. కార్డు రూపకల్పనపై కసరత్తు చేస్తున్నారు. కార్డు ఎలా ఉండాలి. ఏ ఏ అంశాలు కార్డులో ఉంచాలి. సర్వే చేపట్టే విధానం ఇలా అన్నింటిపై అధికారులతో దఫదఫాలుగా చర్చలు జరిపారు. మొత్తానికి కార్డు రూపకల్పన ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. రేషన్ కార్డు, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను ప్రస్తుతానికి తొలి దశలో డిజిటలైజేషన్ చేయాలని చూస్తున్నారు. డిజిటల్ కార్డుల్లో రేషన్ కార్డుల దారుల వివరాలు, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారుల వివరాలు, పొందుపరుస్తారు. తర్వాత ఆరోగ్య శ్రీ, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధిదారుల పేర్లు చేరుస్తారు.

అనంతరం పింఛన్ దారుల వివరాలు పొందుపరుస్తారు. ఇలా ఒక్కొక్క దశలో ఒక్కొ పథకం లబ్ధిదారులు చేరుస్తూ వెళ్తారు. ఒకేసారి అందరి వివరాలు చేర్చడం ఇబ్బంది అవుతుందని అధికారులు భావిస్తున్నారు. దీని వల్ల తప్పులు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అందుకే విడతల వారీగా వివరాలు నమోదు చేస్తే సమస్య ఉండదని చిన్న చిన్న మార్పులు ఉంటే చేసుకోవచ్చని అంటున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవాల్సి ఉన్నా, పథకాల లబ్ధిదారులు చేరినా వారి పేర్లు తర్వాత చేర్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్డులు లబ్ధిదారుల చేతికి వస్తే పదే పదే ఆధార్, ఇతర ధ్రువపత్రాలు అధికారులకు ఇవ్వాల్సిన పనిలేదు. అవసరమైనప్పుడు ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ఫ్యామిలీ వివరాలు పూర్తిగా తెలిసిపోతాయి. దీని వల్ల వాళ్లకు ఇవ్వాల్సిన పథకాలు, అర్హత వివరాలు అన్నీ అందులో డిస్‌ప్లే అవుతాయి. ఇప్పుడు ఉచిత బస్ అమలు అవుతున్నందున ఆధార్, ఇతర కార్డులతో పని లేకుండా ఈ డిజిటల్ కార్డు చూపిస్తే సరిపోతుంది. దాన్ని స్కాన్ చేసిన తర్వాత వాళ్లు అర్హులా కాదా అనేది తేలిపోతుంది. ఈ డిజిటల్ కార్డుకు సంబంధించి కుటుంబాల వివరాలు నమోదు చేసే పైలెట్ ప్రాజెక్టు మూడో తేదీ నుంచి కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని సికింద్రాబాద్‌లో ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఒక వార్డులో అధికారులు తిరుగుతున్నారు. ప్రజలతో మాట్లాడి వారి ఫ్యామిలీ వివరాలు సేకరిస్తున్నారు. ఆ పైలెట్ ప్రాజెక్టు ఏడో తేదీతో గడువు ముగియనుంది. అనంతరం పూర్తిస్థాయి సర్వే ఎప్పటి నుంచి వంటి వివరాలు అధికారులు తెలియజేయనున్నారు.

# పోటీ పడి పెరుగుతున్న
# టామాటా, ఉల్లి





**హైదరాబాద్ :** టమాటా ధరలు ఒక్కసారిగా సెంచరీ కొట్టేస్తోంది. ఎక్కడ చూసిన 80 రూపాయ కంటే తక్కువకు కిలో టమాటా దొరకడం లేదు. నిన్న మొన్నటి వరకు 50రూపాయల్లోపు ధర పలికే టమాటా ఇప్పుడు ఒక్కసారిగా డబుల్ అయిపోయింది. కొనేందుకు వెళ్తున్న వినియోగదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్న వాటినోత సరిపెట్టుకుంటున్నారు. అసలే పండగ సీజన్ ఆపై ధర పెరిగిపోవడంతో ఏం తినాలని వాపోతున్నారు. టమాటా లేనిదే దాదాపు ఎవరింట్లో కూడా వంట పూర్తి కాదు. వెజ్ ఆర్ నాన్‌వెజ్ ఏం వండినా టమాటా ఉంటే ఆ వంటకానికి అదనపు రుచి వస్తుంది. కుటుంబానికి సరిపడేలా వంటకం పూర్తి అవుతుంది. ఇప్పుడు టమాటో వందకు చేరుకోవడంతో వినియోగదారులు ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. కొందరు చింతపండును వినియోగిస్తుంటే మరికొందరు నిమ్మకాయలతో సరిపెట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో వాతావరణ పరిస్థితులకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పంటలు బాగా దెబ్బతిన్నాయి. అక్కడ పండించే పంట పూర్తిగా నాశనమైపోయింది. అక్కడి దిగుబడి పూర్తిగా పడిపోయింది. మధనపల్లిలో పరిస్థితి అంతే ఉంది. ఈ మూడు ప్రాంతాల నుంచి వచ్చే టమాటా ఒక్కసారిగా తగ్గిపోవడంతో పరిస్థితి మారిపోయింది. మొన్నటి వరకు యాభైరూపాయల వరకు ఉండే టమాటా ధరలు ఇప్పుడు ఏకంగా వంద రూపాయలకు చేరాయి. ఇప్పట్లో ఈ ధరలు తగ్గే అవకాశం లేదని తెలుస్తోంది.

మదనపల్లె మార్కెట్‌లోనే టమాటా ధర 80 రూపాయలకుపైగా పలుకుతోంది. అంటే మిగతా ప్రాంతాలకు ఆ సరకు వెళ్లే సరికి వంద రూపాయలకు పైమాటే అంటున్నారు. ఉల్లిగడ్డల ధరలు కూడా ఆ స్థాయిలోనే కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర నుంచి సరిపడా సరకు రాకపోవడంతో ఉల్లి రేటు పెరిగిపోతోంది. అది కూడా క్వాలిటీ ఉండటం లేదన్నది వినియోగదారులు చెబుతున్న మాట.

## విజయవాడ తూర్పు
# బై పాస్‌గా లైన్ క్లియర్

**విజయవాడ :** రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాలకులు తమతమ స్థాయిలలో ఎంత కృషి చేస్తున్నా.. ఇంకా కీలకమైన మౌళిక సదుపాయాల విషయంలో చాలా వెనకబడి ఉన్నాం. ఇలాంటి సందర్భాలలో ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో భాగంగా ఉన్న ప్రభుత్వం కావడంతో రాష్ట్రంలో కూడా కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్ట్‌లకు రంగం సిద్ధమవుతోంది. అందులోనూ విజయవాడకు, ముఖ్యంగా అమరావతి రాజధానికి కీలకమైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులు మంజూరు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు విజ్ఞప్తులు ఫలిస్తున్నాయి. అందులో ఇదొకటి.విజయవాడ తూర్పు బైపాస్. ఇది విజయవాడ నగర ప్రజలకు సుదీర్ఘ కల. నగరం మధ్యలో జాతీయ రహదారి ఉండడం, చుట్టూ కొండ ప్రాంతాలు, మరోవైపు కృష్ణా నది కావడంతో విజయవాడలో ట్రాఫిక్ అంటే నరకమే అన్నట్టు ఇక్కడి ప్రజలు నిరంతరం ఆ బాధను అనుభవిస్తున్నారు. దీంతో తూర్పు బైపాస్ ఎప్పటినుంచో ప్రత్యామ్నాయంగా ఉంది. దీనికి సంబంధించి విజయవాడలో 7 కిలోమీటర్ల మేర సూపర్ స్ట్రక్చర్ వంతెన నిర్మాణం వంటి ప్రాజెక్టులను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా 2024–25 వార్షిక ప్రణాళికలో చేర్చడంతో విజయవాడ వాసుల్లో సరికొత్త భరోసా ఏర్పడిందిగన్నవరం మండలం చిన్నఅవుటపల్లి నుంచి ఇబ్రహీంపట్నం మండలం కాజా వరకు ప్రస్తుతం నిర్మిస్తున్న విజయవాడ బైపాస్‌కు పూర్తి అభిముఖంగా తూర్పువైపు మరో బైపాస్ నిర్మాణానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇది మొత్తం 50 కిలోమీటర్ల మేర ఉండనుంది. ఈ బైపాస్ నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ 2,716 కోట్లు కేటాయించింది. దీనికోసం కన్సల్టెన్సీ మూడు ఎలైన్మెంట్లు సిద్ధంచేసింది. వాటి వివరాలను జాతీయ హైవేస్ అభివృద్ధి సంస్థ ఈ వారంలో కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి ప్రెజెంటేషన్ ఇవ్వనుంది.ప్రస్తుతం చెన్నై–కోల్‌కతా నేషనల్ హైవే విజయవాడ నగరం మధ్యలో వెళ్తుంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ కారణంగా మహానాడు కూడలి నుంచి రామవరప్పాడు రింగ్, నిడమానూరు వరకు.. ప్రస్తుతం ఉన్న హైవేపై నాలుగు వరుసల ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఇయర్ ప్లాన్‌లో మెన్షన్ చేసారు. ఏడు కిలోమీటర్ల మేర ఇన్నోవేటివ్ సూపర్ స్ట్రక్చర్ డిజైన్‌తో ఈ వంతెన నిర్మించాలన్నది అధికారుల ఆలోచన. ఇందుకోసం 669 కోట్ల రూపాయలు ఖర్చు కానున్నట్టు అంచనాలను రూపొందించారు. దీనివల్ల మళ్ళీ లాండ్ అక్విజిషన్ అవసరం ఉండదు, ప్రస్తుతమున్న హైవే డివైడర్ల స్థానంలో పిల్లర్లు వేసి నాలుగు వరుసల ఫ్లై ఓవర్‌ను నిర్మిస్తారు. ఈ సూపర్ స్ట్రక్చర్ పైనా కలెక్టర్లతో పాటు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించదానికి ఎన్‌హెచ్‌ఏఐ సిద్ధం అవుతోంది. దీనికి ల్యాండ్ అక్విజిషన్ అవసరం లేకపోవడంతో డీపీఆర్ సిద్ధంచేసి, టెండర్లు పిలిచి, మార్చి నాటికి గుత్తేదారుకు పనులు అప్పగించేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసారు అధికారులు

# మేమే కూలుస్తాం...

**హైదరాబాద్ :** తెలంగాణలో హైడ్రా హీట్ కొనసాగుతోంది. అధికార పార్టీ నేతల ఫామ్ హౌస్‌లపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తుండటంతో.. కొందరు నేతలు క్లారిటీ ఇచ్చే పనిలో పడ్డారు. మాజీమంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తన ఫామ్ హౌస్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఉందన్నారు. ఒకవేళ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లయితే తానే దగ్గరుండి కూల్చివేయిస్తానన్నారు. ఇరవై ఏళ్ల క్రితమే అన్నీ పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి ఫామ్ హౌస్ నిర్మించామన్నారు పట్నం మహేందర్ రెడ్డి. ఈ మధ్య సర్వే చేసి బఫర్ జోన్‌లో లేదని అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి తన పేరు తెరపైకి తెచ్చి ఆరోపణలు చేస్తున్నారని, తన ఫామ్‌హౌజ్ రూల్స్‌కు విరుద్ధంగా అక్కడే కూల్చేద్దామన్నారు.మరోవైపు సీఎం రేవంత్ తన ఫామ్ హౌస్ కూల్చివేత అంశాన్ని ప్రస్తావించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు స్పందించారు. కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎలాంటి మినహాయింపులు వద్దని సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. సాధారణ పౌరుడి విషయంలో చట్టం ఎలా ఉంటుందో అలాగే వ్యవహరిస్తే చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నానని అన్నారు.

కొంత మంది నేతలు వారి స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తున్నారన్నారు. మూసీ విషయంలో ప్రతిపక్షాలది మొసలి కన్నీరేనని ప్రజలందరికీ తెలుసని లేఖలో ప్రస్తావించారు. అక్రమమైతే తానే దగ్గరుండి కూలుస్తానని చెప్పారు.నఅధికార పార్టీ నేతలు తమ ఫామ్ హౌస్‌ల విషయంలో ప్రభుత్వానికి, విపక్షాలకు వివరణ ఇస్తుండటంలో.. ఇంకెంతమంది నేతలు ఈ జాబితాలో చేరిపోతారో అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. బీఆర్ఎస్ నేతలు పదే పదే అధికార పార్టీ నేతల ఫామ్ హౌస్‌ల గురించి ప్రస్తావిస్తుండటంతో.. ఈ అంశం మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పోలీస్ స్టేషన్ ముందు బతుకమ్మ సంబరాలు

**సికింద్రాబాద్** అల్వాల్ ప్రధాన దుర్గా దేవి అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో అల్వాల్ పోలీస్ సిబ్బంది ఎస్సై అంబికా మరియు మహిళా కానిస్టేబుళ్లు పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై అంబికా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం ఆడపడుచులు అంతా సంతోషంగా భావించినప్పటికీ ఎంతో చాకచక్యంగా బతుకమ్మను రంగు రంగు పూలతో అలంకరించుకొని చిన్న పెద్ద మహిళలంతా ఆటపాటలతో చిందులు వేస్తూ బతుకమ్మ కోలాటం నిర్వహిస్తూ తొమ్మిది రోజులు ఎలాంటి లోటుపాటు లేకుండా సంతోషంగా జరుపుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు


## తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి
# కాయకల్ప అవార్డు

- రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి
- 3 సార్లు కాయకల్ప అవార్డు సొంతం
- వచ్చే నెలలో రూ. 25లక్షలు నగదు అందజేత
- కేంద్ర బృందం సర్వేలో 94శాతం మార్కులతో అవార్డు
- హర్షం వ్యక్తం చేస్తున్న వైద్యాధికారులు..

**వికారాబాద్** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కాయకల్ప అవార్డుల్లో వికారాబాద్ జిల్లా లోని తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి అవార్డు సొంతం చేసుకుంది . 94శాతం మార్కులతో మొదటి స్థానంలో నిలిచి అవార్డును సాధించింది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అందుతున్న సేవ లపై సర్వే చేసి అన్ని విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఆస్పత్రులకు కాయకల్ప అవార్డులను అందజేస్తోంది. ఈ కోవలో రాష్ట్రస్థాయిలో తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మొదటి స్థానంలో నిలిచింది. స్వచ్ఛభారత్ అభియాన్, నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో 2023,24 సంవత్సరానికి గాను ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై కాయకల్ప అవార్డు ఫలితాలను వైద్య ఆరోగ్య శాఖ గురువారం ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్య నిర్వహణ, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ, హైజిన్ ప్రాధాన్యత, ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రాక్టీస్ తోపాటు తదితర అంశాలపై కాయ కల్ప పోటీలు జరిగాయి. అందులో రాష్ట్రంలోని పలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రులు, సీహెచ్ సీలు, పీహెచ్ సీలు పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలో 94శాతం మార్కులతో తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, హైదరాబాద్ లోని కింగ్ కోఠి ప్రభుత్వ ఆస్పత్రి మొదటి స్థానంలో నిలిచాయి. తాండూరు ఆస్పత్రికి మూడోసారి కాయకల్ప ఆవార్డు వచ్చింది. 2000 – 21 – 22లో వరు సగా రెండు సార్లు అవార్డు వరించింది. గతేడాది రేసులో వెనుకబడింది. 2023– 24 సంవత్సరంలో కేంద్ర సర్వే బృందాన్ని మెప్పించింది. దీంతో మూడోసారి అవార్డు వచ్చింది. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ త్వరలో ఢిల్లీలో వైద్య ఆరోగ్య శాఖ నుంచి అవార్డును అందుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి రాష్ట్రస్థాయి కాయకల్ప అవార్డు రావడం సంతో షంగా ఉంది. గతంలో రెండు సార్లు అవార్డు వచ్చింది. అవార్డు రావడం వెనుక ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సమష్టి కృషి ఫలితము ఉన్నాయని అదే విధంగా ఆస్పత్రిలో అన్ని సేవలు రోగులకు అందించడం,ప్రతి రోజు ఆస్పత్రిలో నిర్వ హించే పారిశుధ్య కార్యక్రమం కూడా జరగడం . వీటితోపాటు ఆస్పత్రిలో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ప్రజాప్రతినిధులు సహకరించడం జరగడం వల్ల ఈ అవార్డును సొంతం చేసుకున్నట్లుగా తెలిపారు.

## పూలనే పూజించి దేవతలా చూసుకునే
# గొప్ప పండుగ బతుకమ్మ

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం రోజున కలెక్టరేట్ సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు వారి వారి శాఖల ద్వారా బతుకమ్మను తీరొక్క పూలతో తయారు చేసి మధ్యలో పెట్టి కోలాటాలు ఉయ్యాల పాటలు డీజే పాటల నడుమ బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన సతిమణితో కలిసి ఉద్యోగులతో బతుకమ్మ ఆడి పాడి వేడుకలలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మన పండగ మన సంస్కృతి మన సాంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు. తొమ్మిది రోజులపాటు అడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు, తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ బతుకమ్మ పండుగ జరుపుతారని, దేశంలో పూలను పూజించి ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోనే ఉందని, బతుకమ్మ పండుగను అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించారని అన్నారు. ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ జిల్లా శాఖ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమిలో ఎవరికి వారే...

**నెల్లూరు, అక్టోబరు** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇటీవలే వంద రోజులు దాటింది. అయితే పిఠాపురం నుంచి ఆదోని వరకూ, ధర్మవరం నుంచి ఒంగోలు వరకూ కూటమి పార్టీల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. కూటమికి ముందు కుదిరిన పొత్తులతో మూడు పార్టీలు ఏకమై జగన్ ప్రభుత్వాన్ని అయితే ఓడించగలిగారు కానీ, తమ నియోజకవర్గంలో గెలిచిన నేతలు ఆధిపత్యాన్ని సహించలేకపోతున్నారు. ఇగోలు విభేదాలకు ప్రధాన కారణం. ఎవరి పార్టీ వారిదే. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. తమ పార్టీ క్యాడర్ కోసమే కూటమి పార్టీలు పట్టుబడుతుండటంతో మిత్రపక్షాలకు చెందిన నేతల్లో విభేదాలు రచ్చకెక్కాయని చెప్పక తప్పదు. ఇందులో ఏ పార్టీ నేతదీ తప్పు కాదు.ఎందుకంటే ఎవరి క్యాడర్ ను వారు కాపాడుకోవాలి. ఎవరి జెండాను వారు పదిలంగా ఉంచుకోవాలి. 2024 ఎన్నికలలో కూటమి పార్టీల క్యాడర్, నేతలు అందరూ కలిసికట్టుగా పనిచేశారు. టిక్కెట్ దక్కకపోయినా కలిసి మెలిసి జెండాలను మోశారు. అయితే కూటమి పార్టీల మధ్య ఎన్నికల అనంతరం మాత్రం విభేదాలు అధినాయకత్వాలను కలవరపెడుతున్నాయి. ప్రధానంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహించే పిఠాపురంలోనూ టీడీపీ, జనసేనల మధ్య ఘర్షణ వాతావరణం పొడ చూపుతుంది. ఎమ్మెల్సీ సీటును త్యాగం చేసిన ఎస్‌వీఎస్ఎన్ వర్మ ప్రభుత్వం ఏర్పాటయిన నెల రోజుల నుంచే అసంతృప్తితో ఉన్నారు.అక్కడ జనసేన నేతలకు, వర్మకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. లోకల్ నాయకత్వం మధ్య అన్నులు పొసగడం లేదు. తాజాగా పిఠాపురం అర్బన్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలకు అమీతుమీ సిద్ధమవుతున్నాయి టీడీపీ, జనసేన నేతలు. ఈ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరిగేవి అయినా అధికారం ఉన్న పార్టీల డైరెక్టర్ల పదవులను పంచుకుని ఏకగ్రీవం చేసుకుని వీలుంది. ఐదు డైరెక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడగానే జనసేన నేతలు తమ అభ్యర్థులను రంగంలోకి దింపారు. దీంతో వర్మ కూడా తన అనుచరులను పోటీకి దించి సై అన్నారు. రెండు పార్టీల నుంచి చెరో ఐదుగురు పోటీ చేస్తుండటంతో రెండు పార్టీల మధ్య పోటీ అనివార్యమయింది. ఒక రకంగా రెండు పార్టీలూ బలనిరూపణకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 6వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.ఆదోని నియోజకవర్గంలో అక్కడి సిట్టింగ్ బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడుకు మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు పొడసూపాయి. ఇద్దరు వేర్వేరుగా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో క్యాడర్ కూడా రెండుగా చీలిపోయారు. ఆధిపత్య పోరే దీనికి కారణమని తెలుస్తోంది. ఇక ధర్మవరంలో బీజేపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు టీడీపీ నేతలకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మున్సిపల్ కమిషనర్ నియామకం ఇందుకు కారణం. ఒంగోలులో టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. జనసేనలో చేరిన బాలినేని వదిలేది లేదని చెబుతున్నారు. ఇవి కేవలం ఉదాహరణ మాత్రమే అనేక నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతల మధ్య రచ్చ రంబోలా పార్టీ అధినేతలకు తలనొప్పిగా మారనున్నాయి. ధర్మవరంలో ఎన్నికల ముందు వరకూ ఉన్న ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను కాదని కూటమి ఏర్పడిన తర్వాత ఆ స్థానాన్ని బీజేపీకి కేటాయించింది. అప్పటి వరకూ తానే విజేత అని భావిస్తున్న నాటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సత్యకుమార్ ను ఎంపిక చేయడంతో గెలుపు తనదేనని భావించారు. అయితే టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు సమిష్టిగా పనిచేసి ధర్మవరంలో కేతిరెడ్డిని స్వల్ప ఓట్ల మెజారిటీతో ఓడించగలిగారు. మిగిలిన నియోజకవర్గాల్లో యాభై వేలకు పైన వచ్చి మెజారిటీలు ధర్మవరానికి వచ్చేసరికి మాత్రం రెండు వేలకు మించలేదు. అయినా అందరూ కలసి పనిచేయడంతోనే సత్యకుమార్ విజయం సాధించారు.అయితే అదృష్టం సత్యకుమార్ ఇంట్లోనే ఉంది. కేవలం ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా బీజేపీలో నమ్మకమైన నేతగా ఉన్న ఆయనకు చంద్రబాబు కేబినెట్ లో మంత్రి పదవి లభించింది. హేమాహేమీలను పక్కన పెట్టారు. సత్యకుమార్ కు అత్యంత కీలకమైన వైద్య ఆరోగ్య శాఖను అప్పగించారు. కానీ సత్యకుమార్ మాత్రం వైసీపీ స్థానిక నేతలను దగ్గరకు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. టీడీపీ, జనసేన కంటే వైసీపీ నేతలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అక్కడ విమర్శలు బాహాటంగా చేస్తున్నారు. మరోవైపు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి ప్రధానమైన వారిని దూరం చేయడానికే సత్యకుమార్ వైసీపీ వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వ సమయంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డికి అనుకూలంగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను ధర్మవరానికి సత్యకుమార్ తీసుకురావడంపై టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాలయానికి కూడా పెద్దయెత్తున ఫిర్యాదులు అందాయి. తమను వేధించిన కమిషనర్ ను సత్యకుమార్ కావాలనే మున్సిపల్ కమిషనర్ గా తీసుకు వచ్చారంటూ టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. మరోవైపు పరిటాల శ్రీరామ్ కూడా సత్య కుమార్ వ్యవహారశైలిపై అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఆయన బహిరంగంగా బయట పడకపోయినా, ఆయన వర్గీయులు మాత్రం రోడ్ల మీదకు వచ్చి ఆందోళనకు దిగడం ఇప్పుడు ధర్మవరంలో టీడీపీకి ఇబ్బందిగా మారింది. దీనిపై సత్యకుమార్ తో చర్చించి సమస్యను పరిష్కరించాలన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# భారీ స్కెచ్ తో ఢిల్లీకి చంద్రబాబు

**విజయవాడ :** కేంద్రంలో ఈసారి చంద్రబాబు పాత్ర పెరిగింది.గత ఐదేళ్లుగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో అధికారానికి దూరం కాగా..కేంద్రంలో కూడా పరపతి తగ్గింది. అటు బిజెపి అగ్రనేతలు పట్టించుకోలేదు. వారిని కాదని ఇతర జాతీయ పార్టీలతో సంబంధాలు ఏర్పరచుకోలేదు చంద్రబాబు. అయితే ఈ ఎన్నికల్లో అనూహ్యంగా చంద్రబాబు ఇమేజ్ పెరిగింది. రాష్ట్రంలో ఒంటరిగానే టిడిపి 134 అసెంబ్లీ స్థానాలను సాధించింది. కూటమిపరంగా 164 సీట్లతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ సొంతంగా 16 ఎంపీ సీట్లలో గెలిచింది. కూటమిపరంగా 21 సీట్లతో సత్తా చాటింది. అయితే గత రెండుసార్లు కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ సొంతంగానే అధికారంలోకి రాగలిగింది. కానీ ఈసారి మెజారిటీకి అల్లంత దూరంలో నిలిచిపోయింది బిజెపి బలం. సరిగ్గా అటువంటి సమయంలోనే నేనున్నానంటూ చంద్రబాబు ఎన్డీఏ ఊపిరిలూదారు.మూడోసారి ఎన్డీఏ సుస్థిరతకు చంద్రబాబు అవసరం అనివార్యంగా మారింది. దీంతో చంద్రబాబు ఇమేజ్ అమాంతం పెరిగింది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి చేరింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామ్యం అయ్యింది. అయితే చంద్రబాబు ఇక్కడే ఒక ఎత్తుగడ వేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ కేంద్రం సాయాన్ని పొందేలా పక్కాగా ప్లాన్ చేశారు. అందులో భాగంగానేఅమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం దొరికింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం నిధుల కేటాయింపు జరిగింది. ఈ ఐదేళ్లపాటు ఇలానే సాఫీగా వెళ్లిపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీలైనంత వరకు భారీగా కేంద్రం నుంచి నిధులు సమీకరణ చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్న ప్రతిసారి రాష్ట్రానికి ఏదో ఒక ప్రయోజనందక్కుతూ వస్తోంది.ఈ తరుణంలో ఈ నెల ఏడున చంద్రబాబు ఢిల్లీ వెళ్ళనున్నారు. దీంతో కేంద్ర సాయం పై ఇప్పుడే చర్చ ప్రారంభం అయ్యింది.చంద్రబాబు రెండు రోజులు పాటు ఢిల్లీలో ఉండనున్నారు. ఈనెల 7న ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. 8వ తేదీ సాయంత్రం తిరిగి అమరావతికి వస్తారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా విశాఖ ఉక్కు పై కేంద్ర ఆర్థిక, ఉక్కు శాఖల మంత్రుల ఆధ్వర్యంలో జరిగే కీలక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో భేటీ అవుతారని తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఏపీకి రావలసిన కీలక ప్రాజెక్టులతోపాటు అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం పై వారితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను చంద్రబాబు కలిసి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖ రైల్వే జోన్ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం ఆమోద ముద్ర వేసిన విషయం విధితమే. విశాఖ రైల్వే జోన్ భూమి పూజ ముహూర్తం పై రైల్వే శాఖ మంత్రి తో చర్చించబోతున్నట్లు సమాచారం. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు, పోలవరం అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి వరద సాయంతో పాటు ఇతర కేంద్ర ప్రాజెక్టులు, ఏపీకి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర పెద్దలతో సీఎం చర్చిస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# జనసేన విస్తరణ దిశగా పవన్

**విజయవాడ** రాజకీయాలు ఎంత విచిత్రంగా ఉంటాయంటే ఏదో సినిమాలో చెప్పినట్టు " లైట్ ఎక్కడో ఉంటుంది.. దాని స్విచ్చు ఇంకెక్కడో ఉంటుంది". నాయకుల స్పీచ్ గమనిస్తే యథాలాపంగా మాట్లాడిన మాటల వెనుక చాలా పెద్ద వ్యూహమే కనపడుతుంది. దానికి పవన్ కల్యాణ్ వారాహి డిక్లరేషన్ ప్రసంగం బెస్ట్ ఎగ్జాంపుల్. ఎక్కడో ఆవు నెయ్యి కల్తీ దగ్గర మొదలైన రచ్చ పవన్ సనాతన ధర్మం కోసం తమిళంలో నిప్పులు చెరిగిన వరకు చేరుకుంది. సనాతన ధర్మ బోర్డ్ అనీ ధర్మ పరిరక్షణ అనీ పవన్ చాలా అంశాల మీదే మాట్లాడినా అసలు టార్గెట్ మాత్రం తమిళ రాజకీయ చిత్రమే అని అర్థమయిపోతుంది అంటున్నారు విశ్లేషకులు.పవన్ కల్యాణ్ ఎంత తెలివైనవాడు అంటే అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వారు కూడా ఆయన వ్యూహం ఏంటి అనేది సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు. ఆయన ఆవేశమంతా ఏదో జగన్ మీదనో.. తిరుమలలోని ఆ కల్తి నెయ్యి వివాదం మీదనో అని భావించారు. కానీ ఆయన తన పార్టీని విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్న సంగతి స్పష్టమైపోయింది. ఫక్తు ద్రవిడ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే తమిళనాడులో ఆల్టర్నేటివ్ పొలిటికల్ థాట్‌ను బిల్డ్ చేసే పనిలో పవన్ ఉన్నట్టు తెలిసిపోతుంది. తమిళనాడులో ఎంట్రీ ఇవ్వడం కోసం జాతీయ పార్టీలు చాలా ప్రయత్నించాయి. కానీ ఎంజీఆర్,కరుణానిధి కాలం నుంచి కూడా అది వర్కౌట్ కాలేదు. వారిద్దరనే కాదు తర్వాత కాలంలో జయలలిత, కరుణానిధి మధ్య ఎంతటి పొలిటికల్ వైరం నడిచినా బయట వ్యక్తులని వారు ఎంటర్ కానివ్వలేదు. మధ్యలో శరత్ కుమార్, విజయ కాంతుల లాంటి వాళ్ళు పార్టీలు పెట్టినా స్థానిక అంశాల మీదనే ఫోకస్ చేశారు. అంతే కానీ యాంటీ ద్రవిడియన్ థాట్ ఏ మాత్రం తమిళనాట ఎంకరేజ్ చేయలేదు. పోనీ వాళ్లందరి హవా ముగిసిపోయిన తర్వాత అంటే కరుణానిధి, జయలలిత మరణంతో తమిళ రాజకీయాల్లో ఒక ఖాళీ ఏర్పడింది. దీన్ని అవకాశంగా తీసుకుందామనే జాతీయ పార్టీలకు స్టాలిన్ అడ్డుగా నిలబడ్డారు. శశికళ, అన్నామలైల ద్వారా తమిళనాట ప్రయోగం చేద్దామనుకున్న బీజేపీ బోల్తా పడింది. లేటెస్ట్‌గా తమిళ దళపతి విజయ్ సినిమాలకు బ్రేక్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చారు. మరో రెండేళ్లలో జరిగే తమిళనాడు ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, విజయ్ పార్టీ ౹ఎఐ మధ్యే ఉండే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. విజయ్ కూడా తన సినిమాల ద్వారానో, అభిప్రాయాల ద్వారానో పూర్తిగా ద్రవిడ భావజాలాన్ని ప్రకటిస్తూ వచ్చారు. "మెర్సల్" సినిమాలో ఊూ పై తను పేల్చిన డైలాగ్స్ దేశవ్యాప్తంగా పెద్ద చర్చనే రేపాయి.

ఆ టైంలో ఢిల్లీ పెద్దల ఆగ్రహానికి గురైన ఘటనలు కథనాలుగా చూసాం. మరోవైపు స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రస్తుతం ఉన్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఆయన ఇచ్చిన స్టేట్మెంట్ ఏ రేంజ్‌లో ప్రకంపనలు సృష్టించాయో తెలిసిందే. సో భవిష్యత్తులో తమిళనాడులో పార్టీలు తమలో తాము ఎంతగా కొట్లాడుకున్నా మత ఆధారిత రాజకీయాలవైపు మొగ్గు చూపే ఛాన్స్ లేదు. దీనినే ఒక అవకాశంగా పవన్, ఆయన సన్నిహితులైన ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారని సమాచారం.అసలు తమిళనాడు అనేది పొలిటికల్‌గా జాతీయ పార్టీలకు చాలా అవసరం. యూపీఏ కావొచ్చు, ఎన్డీఏ కావొచ్చు వాళ్ల ప్రవేశపెట్టే చాలా నిర్ణయాలకు తమిళ ఎంపీల మద్దతు అవసరం. 39 మంది ఎంపీలు ఉన్న తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఏకతాటిపైనే ఉంటూ వచ్చింది. పార్టీలు వేరైనా రాష్ట్ర ప్రయోజనాలు అంటే మాత్రం ఏకమైపోతారు అక్కడి రాజకీయ నేతలు. అందుకే జాతీయ పార్టీల వ్యూహాలు అక్కడ పనిచేయడం లేదు. పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు ఇలా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించినది ఏదైనా సరే కేంద్ర ముక్కుపిండి మరీ తమిళ పార్టీలు పట్టుకెళ్ళిపోతాయి. అందుకే ఎలాగైనా సరే తమిళ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి పట్టు బిగించాలనేది పవన్, ఆయన ఢిల్లీ స్నేహితుల అజెండాగా కనబడుతోంది.తన సనాతన ధర్మ పరిరక్షణ ప్రసంగాలతో సంచలనం సృష్టిస్తున్న పవన్ మొదట్లో తమిళ నటుడైన కార్తీ, అక్కడ బాగా పట్టున్న ప్రకాష్ రాజ్‌ను టార్గెట్ చేసినట్టు కనిపించినా.. నిన్న పేరు చెప్పకపోయినా ఉదయనిధి స్టాలిన్‌ను విమర్శించినా తమిళ రాజకీయాలను దృష్టిలో పెట్టుకునే అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అన్నామలై లాంటి వాళ్ళ ఆవేశ పూరిత రాజకీయాల ద్వారా తమిళ ప్రజల్లోని ఒక సెక్షన్‌లో ప్రభావం పెంచుకుంది బీజేపీ. ఇప్పుడు సినీ రంగంలో పవర్ స్టార్ స్థాయిలో ఉన్న తమ స్నేహితుడు పవన్‌ని ఉపయోగించుకుని తమిళనాట బాగా చొచ్చుకుపోయే వ్యూహం పన్నిందనేది పొలిటికల్ ఎనలిస్టుల అంచనా.

దానికి తగ్గట్టుగానే పవన్ అడుగులు కదుపుతున్నారని అందుకే పనికట్టుకుని మరీ తమిళ ఇంటర్వ్యూలు, తమిళ స్పీచ్‌లు ఇస్తూ తమిళ ప్రజల అభిమానం పొందే పనిలో పడ్డారనే వాదన కూడా వినిపిస్తోంది. అసలే తమిళ నాట భాషాభిమానం, సినీ అభిమానం ఓ రేంజ్ లో సక్సెస్ అయిన ఫార్ములాలు. వాటికి తోడు సనాతన ధర్మ రక్షకుడిగా ఓ కొత్త వాదనతో తమిళ రాజకీయాల వైపు పవన్ అడుగులు వేస్తున్న దృశ్యం చాలా స్పష్టంగా కనబడుతుంది అన్న పొలిటికల్ అంచనాలు ఎంతమేర నిజమవుతాయో చూడాలి.

# పథకాలు సరే....
## ఆ రెండింటి సంగతేంటీ..

**గుంటూరు :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తోంది. జూన్ 12న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. అటు తరువాత మంత్రులు కొలువుదీరారు. ఈ ఎన్నికల్లో చాలావరకు హామీలు ఇచ్చారు చంద్రబాబు. అందుకు తగ్గట్టుగానే కీలక ఐదు హామీలకు సంబంధించి ఫైళ్లపై సంతకాలు చేశారు. మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచారు. ముందుగానే హామీ ఇచ్చినట్టు ఏప్రిల్ నెల నుంచి బకాయిలు అందించారు. అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసేందుకు యోచిస్తున్నారు. అయితే కీలకమైన అన్నదాత సుఖీభవ, అమ్మఒడి వంటి పథకాలు ప్రారంభానికి నోచుకోలేదు. ఎప్పుడు అమలు చేస్తారో కూడా తెలియడం లేదు. కనీసం దాని గురించి సన్నాహాలు కూడా లేవు. ఈ ఏడాది జూన్ లో కూటమి అధికారంలోకి వచ్చింది. అదే నెలలో విద్యా సంవత్సరం ప్రారంభమైంది. జూలైలో ఖరీఫ్ మొదలైంది. కానీ పిల్లల చదువుకు సాయం లేదు. ఇటు అన్నదాత సుఖీభవ కింద రైతులకు సాయం అందించలేదు. అసలు ఈ ఆర్థిక సంవత్సరానికి అందించే ఉద్దేశం ఉందా? లేదా? అన్నది తెలియాలి. మంత్రులు మాత్రం అడపాదడపా ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై ప్రజల నుంచి విమర్శలు ప్రారంభమవుతున్నాయి.ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణమవుతున్నాయి ఈ పరిణామాలు2019లో జగన్ అధికారంలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో నవరత్నాలు కింద హామీలు ఇచ్చారు. అందులో ఒకటి అమ్మ ఒడి. ఇలా అధికారంలోకి వచ్చారో లేదో.. తొలి ఏడాది అమ్మ ఒడి అమలు చేశారు. ప్రతి కుటుంబంలో చదువుకుంటున్న పిల్లల్లో ఒకరికి అమ్మ ఒడిని వర్తింపజేశారు. తొలి ఏడాది 15 వేల రూపాయలు అందించారు. అందులో 1000 రూపాయలు ను పాఠశాల నిర్వహణకు గాను కోత విధించారు. అటు తరువాత వరుసగా మూడేళ్ల పాటు అమ్మ ఒడిని అమలు చేయగలిగారు. అయితే ఈసారి 13000 లబ్ధిదారుల ఖాతాలో.. రెండు వేల రూపాయలను మాత్రం పాఠశాల నిర్వహణ ఖర్చులకు గాను తీసుకున్నారు. అయితే తాను అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకు సాయం చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటుతున్నా ఇంతవరకు అమలు చేయలేదు.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పేరును మార్చారు. అన్నదాత సుఖీభవ గా మార్చి దాని వెబ్సైట్ను సైతం మార్చేశారు. దీంతో ఈ ఖరీఫ్ నుంచే అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20,000 అందుతుందని ఆశించారు. కానీ ఖరీఫ్ దాటిపోతోంది. ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టూ లేదు. కనీసం సన్నాహాలు కూడా చేయలేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వంతో పని లేకుండా కేంద్రం పిఎం కిసాన్ సామాన్ నిధిని కొనసాగిస్తుంది. రేపు రైతుల ఖాతాలో కేంద్ర సాయం కింద రెండు వేల రూపాయలు జమ కానుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇస్తామన్న నగదు సాయం మాత్రం అందకుండా పోతుంది. దీనిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అన్నింటికీ మించి ఈ రెండు పథకాలు కీలకంగా ఉన్నాయి. ప్రజల్లో మాత్రం ఆ స్థాయిలో సంతృప్తి కనిపించడం లేదు. మిగతా పథకాల పేరు చెప్పి కాలం గడిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# ఇక్కడ ఎదురు చూపులేనా

**విజయనగరం** విజయనగరంలో జిల్లాలో ఈ అసెంబ్లీ వైసీపీ చిత్తుగా ఓడిపోయింది. కానీ అక్కడ పార్టీ మాత్రం బలంగానే ఉంది. నేతల మధ్య ఆధిపత్య పోరుతో కేడర్ అయోమయం కారణంగా చాలామంది బయటకు వచ్చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా విజయనగరం మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని తట్టుకోలేక చాలామంది వైసీపీ నేతలు రాంరాం చెప్పేశారు.తమకు అండగా ఉంటారనుకున్న మాజీమంత్రి బొత్స, జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను వంటి నేతలు కూడా విజయనగరం నియోజకవర్గ రాజకీయాల్లో వేలు పెట్టే సాహసం చేయలేకపోయారు. తమ అనుచరులకు భరోసా ఇవ్వలేకపోవడంతో సీనియర్లయిన పిల్లా విజయకుమార్ వంటి నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు.వైసీపీ స్థాపించిన మొదట్లో తొలి సభ్యత్వం తీసుకుని జిల్లాలో మొదటిసారి జెండా ఎగరేసిన వారిలో అవనాపు విక్రమ్, విజయ్ సోదరులు ఉండేవాళ్లు.

అయితే కొన్ని రాజకీయ కారణాలతో వాళ్లిద్దరూ వైసీపీని వీడి చెరోదారి చూసుకున్నారు. ఒకరు జనసేన, మరొకరు టీడీపీలో చేరిపోయారు.అవనాపు ఫ్యామిలీతో పాటు పలువురు విజయనగరం నేతలు ఆ తర్వాత వైసీపీని వదిలారు. అవనాపు సూరిబాబు మరణంత తర్వాత మాజీమంత్రి పెన్మత్స సాంబశివరావు అడుగు జాడల్లో నడుస్తూ ఎమ్మెల్యే టికెట్‌కు ప్రయత్నించారు అవనాపు విక్రమ్, విజయ్.అదే టైంలో కోలగట్ల కాంగ్రెస్‌ను వదిలి వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కడంతో అవనాపు బ్రదర్స్ అవమానంగా ఫీలయ్యారు. 2019లోనూ సేమ్ సీన్ రిపీట్. దీంతో వైసీపీలో ఎంత పనిచేసినా తమకు గుర్తింపు లేదని.. కోలగట్ల కారణంగా తమను పక్కన పెడుతున్నారన్న భావన కలిగింది. మాజీమంత్రి బొత్సకు అనుచరుల్లా మసులుకున్నా.. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఈ సోదరులకు కోలుకోలేని దెబ్బ వేశాయి.కనీసం కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు కూడా వీరికి అవకాశం దక్కలేదు. అప్పట్లో ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డినేటర్‌గా ఉన్న విజయసాయిరెడ్డి ముందు ఇదే విషయాన్ని బోరున వెళ్లగక్కినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కోలగట్ల, అవనాపు బ్రదర్స్ మధ్య గ్యాప్ బాగా దూరమైంది. ఇలాను ఉంటే కుదరదని ఆ సోదరులు చెరోదారి వెతుక్కున్నారు. ఎన్నికల ముందు టీడీపీలో చేరిపోయారువిక్రమ్ కుటుంబం జనసేన పార్టీకి దగ్గరైంది. విజయ్ ఫ్యామిలీ టీడీపీలో చేరింది.

2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఏర్పడటంతో వీళ్లిద్దరూ ఒకే గూటికింద పనిచేసే చాన్స్ మళ్లీ వచ్చింది. 14 ఏళ్లు వైసీపీకి అండగా ఉంటూ.. ఆర్థికంగా కూడా సహాయ సహకారాలిచ్చిన తమను అధినేత జగన్ మోసం చేశారన్న భావనలో వీరిద్దరూ పార్టీలు మారినా.. ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రాజకీయంగా ఎదగలేకపోయారు.జిల్లాలో మంచి పట్టున్న అవనాపు ఫ్యామిలీ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలంగానే ఉంది. అయితే ప్రస్తుతం జనసేనలో కూడా వారికి ఇలాంటి ఆధిపత్య పోరే ఎదురవుతోంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్విని, గురాన అయ్యలు వంటి నేతలు ముందు వరసలో ఉన్నారు. దీంతో అవనాపు విక్రమ్ దంపతులకు మరోసారి గడ్డుకాలం ఎదురైంది.టీడీపీలో కొనసాగుతున్న అవనాపు విజయ్ కూడా ఎమ్మెల్యే అదితి గజపతిరాజును నమ్ముకొనే అడుగులు వేస్తున్నారు. భవిష్యత్ లో రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలైన తమ రాజకీయ భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తాయని గంపెడాశాలతో ఉన్నారు. మొత్తానికి వేర్వేరు పార్టీలైనా.. ఇద్దరు సోదరులు ఒకే కూటమి గూటికి చేరుకోవడం కొంత రిలీఫ్. మరి భవిష్యత్ లో వీరికి ఎలాంటి చాన్స్‌లు వస్తాయో వెయిట్ అండ్ సీ..

# సీఐడీకి జెత్వానీ కేసు

**విజయవాడ :** ఏపీలో వివాదంగా మారిన ఓ హీరోయిన్ కేసు ఇప్పుడు చేతికి వెళ్లబోతుందట. ఇప్పటికే బెయిల్ కోసం ఫైట్ చేస్తున్న ఆ ఆఫీసర్లకు..సీఐడీ గుబులు వెంటాడుతోందట. ఆ నటి కేసులో కొత్త కొత్త ట్విస్ట్‌లు ఉంటాయా.? ఇంకొందరు ఐపీఎస్ ఆఫీసర్స్ మెడకు చుట్టుకోబోతోందా.? పవర్‌లో ఉన్నప్పుడు ఏం చేసినా నడుస్తుంది. అనుకున్నోడి మీద కేసు పెట్టొచ్చు. తప్పు చేయనోన్ని కూడా ఇరకాటంలో పడేయొచ్చు. పర్మిషన్లు, చట్టాలు ఇవేవి అడ్డురావు. అందుకే అధికారం ఇచ్చే కిక్కే వేరు. అలాగని సమయం కలసి రాకపోతే అరాచకానికి మూల్యం చెల్లించుకోక కూడా తప్పదు. పవర్ చేతిలో ఉన్నప్పుడు ఏది పడితే అది చేశారు. ప్రభుత్వం మారింది. పాపాల చిట్ట బయటపడుతుంది. ఒకటా రెండా..స్యాండ్, మైన్, వైన్..చెప్పుకుంటూ పోతే పెద్ద కథే ఉంది. అంతేకాదు ఓ హీరోయిన్ కేసు కూడా కొందరు అధికారుల మెడకు చుట్టుకుంది. రేపోమాపో ముంబై నటి జత్వానీ కేసును సీఐడీకి ఇవ్వబోతున్నారట. దీంతో ఉన్న హెడెక్ చాలదని..ఇప్పుడు కొత్త లొల్లి వచ్చిపడబోతుందని పిసుక్కుంటున్నారట ఆ అధికారులు. మాకేం తెలియదని వాళ్లు.. మీ వెనక ఉన్నదెవరో చెప్పాలని పోలీసులు దీంతో రోజురోజుకు కేసు జఠిలం అవుతుంది. ప్రస్తుత పరిస్థితి చూస్తే హీరోయిన్ కేసులో ఆ అధికారులకు ముప్పుతిప్పలు తప్పేలా లేవు.ముంబై నటి జెత్వానీ కేసు దర్యాప్తును సీఐడీకి ఇస్తూ రేపోమాపో ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందంటున్నాయి ప్రభుత్వం వర్గాలు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు సీనియర్ ఐపీఎస్ పిఎస్సార్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్ని సస్పెండ్ అయ్యారు. మరికొందరు పోలీసు అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే నలుగురు పోలీసులతో పాటు సీనియర్ ఐపీఎస్ అధికారులు, మరో న్యాయవాది బెయిల్ కోసం హైకోర్టుకెళ్లారు. అయితే ఇంకో సీనియర్ ఐపీఎస్ అధికారి పాత్ర ఉందన్న ఆరోపణలతో ఈ కేసును సీఐడీ కి అప్పగించేందుకు సర్కార్ కసరత్తులు చేస్తోంది.ముగ్గురు అధికారుల సస్పెన్షన్, వారి మీద నమోదైన కేసులు ఒక ఎత్తు అయితే.. ఇప్పుడు ఈ ఎపిసోడ్‌లోకి మరో కొత్త కేరక్టర్ ఎంటరైందని అంటున్నారు. సీనియర్ ఐపీఎస్ ల మీద దర్యాప్తు జరుగుతున్న క్రమంలో మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పేరు కూడా తెరపైకి రావడం సంచలనం అవుతోంది. జెత్వానీ కేసులో నేరుగా నాటి డీజీపీ పేరు లేకున్నా.. పరోక్షంగా ఆయన వ్యవహారశైలిపైనే అధికార వర్గాల్లో చర్చ జరుగుతోందట. డీజీపీగా, స్టేట్ పోలీస్ బాస్‌గా ఈ కేసు విషయంలో ఏం జరుగుతోందో తెలిసి కూడా రాజేంద్రనాథ్ రెడ్డి ఆపలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.?

ఎంక్వైరీ స్టార్ట్ అయితే..మాజీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి నోటీసులు ఇస్తారని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌సైడ్ టాక్ వినిపిస్తోంది. అంతేకాదు ఈ కేసులో సస్పెండ్ అయిన ఐపీఎస్ ఆఫీసర్లు పిఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా, విశాల్ గున్నిలపై గతంలో ఏమైనా ఆరోపణలు ఉన్నాయా..? అనే కోణంలో కూడా ప్రభుత్వ పెద్దలు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. అందరికంటే ఎక్కువగా పిఎస్సార్ ఆంజనేయులు మెడకు ౦ఖఖూఅలో జరిగిన వ్యవహారాలు చుట్టుకోబోతున్నట్టు టాక్.గ్రూప్స్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు.. వాల్యూయేషన్‌లో రకరకాల పద్ధతులను ఫాలో అయ్యారనే అభియోగాలను తెరమీదకు వస్తున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి మరింత సమాచారం సేకరించడంతో పాటు.. అవసరమైన సాక్ష్యాలను కూడా సిద్ధం చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి రాష్ట్ర పోలీస్ వర్గాలు. ఇదే జరిగితే పిఎస్సార్ మరిన్ని కేసుల్లో ఇరుక్కోవడం ఖాయమని అంటున్నారు. ఇలా జెత్వానీ కేసు కొత్త పుంతలు తొక్కబోతోంది. ముందు ముందు ఇంకెన్ని ట్విస్ట్‌లు ఉంటాయో, ఏయే మలుపులు తిరుగుతాయోనన్న ఉత్కంఠ పెరుగుతోంది.

# ఇలా అయితే ఎలా...
## - వైసీపీ కేడర్ అంతర్మథనం

**కడప :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై దృష్టి పెట్టకపోవడంపై పార్టీలో నేతల మధ్య చర్చ జరుగుతుంది. ఓటమి తర్వాత నేతలు ఓపెన్ అయిపోతున్నారు. జగన్ ఇలాగే వ్యవహారశైలి కొనసాగిస్తే పార్టీ ఎదగడం కష్టమేనని అంటున్నారు. ఎన్నికల వేళ తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుని ఇప్పటికైనా నేతలకు పట్టున్న నియోజకవర్గాల్లో వారిని ఇన్‌ఛార్జులుగా నియమిస్తే క్యాడర్ ను కాపాడుకుంటారని చెబుతున్నారు. కానీ జగన్ కు మాత్రం ఇగో అడ్డం వస్తున్నట్లుంది. అందుకే ఆయన నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల నియామకంపై ఎలాంటి నియామకాలు చేపట్టలేకపోతున్నారు. జిల్లా అధ్యక్షులను మాత్రమే నియమిస్తూ మళ్లీ నేతలపై పెత్తనానికి కొందరిని వదులుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలను అనేక మందిని నియోజకవర్గాలను బదిలీ చేశారు. ఒకరి నియోజకవర్గాలకు వేరే వారిని అప్పగిస్తూ టిక్కెట్లను కేటాయించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో జగన్ వ్యూహం బెడిసి కొట్టింది. కేవలం పదకొండు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. వారిపై వ్యతిరేకత ఉందని మార్చారనుకున్నారు కానీ, తన ప్రభుత్వంపై ప్రజల్లో ఇంతటి వ్యతిరేకత ఉందని ఊహించ లేకపోయారు. అంచనా ఊహకు కూడా అందకపోవడంతోనే జగన్ అలాంటి నిర్ణయం తీసుకున్నారు. అంతా ఐప్యాక్ టీం చెప్పినట్లే చేశానంటూ చేతులు దులిపేసుకున్నారు. దీంతో అయిష?టంగానే ఆ నియోజకవర్గాలకు వెళ్లిన నేతలకు ఓటమి ఎదురు కావడంతో అక్కడ పార్టీని పట్టించుకోవడం మానేశారు. పాత వారు కూడా వదిలేశారు

. దీంతో ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ అనాథలుగా మారిపోయారు. నేతలు లేక క్యాడర్ కూడా చెల్లాచెదురు కాకముందే అక్కడ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించాల్సిన అవసరం ఉందన్నది పార్టీ నేతల అభిప్రాయం. పాత వారికే తిరిగి అవకాశమిస్తే వారు తిరిగి ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేస్తారంటున్నారు. కానీ జగన్ మాత్రం పార్టీని పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో నేతలు లేకపోవడంతో క్యాడర్ ను కూటమి ఎమ్మెల్యేలు లాగేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ ఇలా చేతులు ముడుచుకుని కూర్చుంటే రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీస పోటీ ఇచ్చేందుకు కూడా అవకాశముండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటికీ వైసీపీని అభిమానించే క్యాడర్ అనేక మంది ఉన్నప్పటికీ వారికి అండగా నిలిచే నేత లేక డీలా పడిపోయింది. మరోవైపు అధికారంలో ఉన్నపార్టీ హామీలను అమలుపర్చకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరింది. దానిని క్యాష్ చేసుకునేందుకు లీడర్లు అవసరం. కానీ జగన్ ఇలా కాలయాపన చేస్తూ వెళితే పార్టీ చేతుల్లో నుంచి చేజారిపోతుందన్న ఆందోళన నేతల్లో కనిపిస్తుంది కాని జగన్ లో మాత్రం వీసమెత్తు కనిపించడం లేదని, తిరిగి తనవల్లనే పార్టీ పుంజుకుంటుందన్న ధోరణిలో ఉన్నారంటున్నారు నేతలు. మరి జగన్ తీసుకునే నిర్ణయంపైనే పార్టీ ఆధారపడి ఉంటుందన్నది పార్టీ బలంగా వినిపిస్తున్న టాక్.

# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే



## కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుద్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.




# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

## - ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి




కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. ఇప్పటివరకు రూ.405 కోట్లు వసూలు చేసింది.

# మతాంతర వివాహంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా

## నటి ప్రియమణి మనోగతం

దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని ప్రియమణి చెప్పారు. 'జవాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మూడు ప్రాజెక్ట్‌లు విడులయ్యాయి. 'మైదాన్', 'ఆర్టికల్ 370' మిశ్రమ స్పందనలకు పరిమితమయ్యాయి. 'భామాకలాపం 2'తో పాజిటివ్ టాక్ అందుకున్నారు. 2022లో విడుదలైన 'భామాకలాపం'కు కొనసాగింపుగా ఇది వచ్చింది. ప్రస్తుతం ఆమె కన్నడ, మలయాళంలో సినిమాలు చేస్తున్నారు.




# తెలుగు సినిమా అంతా నా వెనక నిలబడింది: నాగ్



'నేను ఎప్పుడూ కూడా చాలా బలమైన వ్యక్తినని అనుకుంటూ ఉంటాను. ఇక నా కుటుంబ రక్షణ విషయానికి వస్తే, నేనొక సింహాన్ని. అదృష్టవశాత్తూ మొత్తం తెలుగు చలనచిత్ర పరిశ్రమ మాకు అండగా నిలబడేందుకు ముందుకు వచ్చింది. ఇది మా నాన్నగారి గొప్పతనం, ఆశీస్సులుగా భావిస్తున్నాను అంటూ తాజాగా కింగ్ నాగార్జున నుండి ఓ మెసేజ్ వచ్చింది. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదస్పద కామెంట్స్ ఎంతగా వైరల్ అయ్యాయో తెలిసిందే. కేటీఆర్‌ని టా÷-గ్గ÷ట్ చేసే క్రమంలో ఆమె అక్కినేని ఫ్యామిలీపై కూడా కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యామిలీ అంతా రెస్పాండ్ అయింది. అక్కినేని ఫ్యామిలీనే కాదు.. మొట్టమొదటిసారి తెలుగు సినిమా ఇండస్ట్రీ కూడా ఒక్క తాటిపైకి వచ్చి కొండా సురేఖ కామెంట్స్‌ని ఖండించారు. కొందరైతే ఆమెపై ధ్వజమెత్తారు కూడా. ఈ విషయంపై మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువునష్టం దావా కూడా వేశారు. అయితే.. కింగ్ నాగార్జునకు ఇండస్ట్రీ మొత్తం సపోర్ట్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే ఇదే నాగార్జున గతంలో ఒకసారి తెలుగు సినిమా ఇండస్ట్రీ కష్టాలలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కామెంట్స్‌ని నెటిజన్లు బయటికి తీస్తున్నారు. ఏపీకి వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని ఎన్ని ముప్పుతిప్పలు పెట్టాడో తెలిసిందే. మరీ ముఖ్యంగా సినిమా టికెట్ల ధరల విషయంలో దారుణంగా ప్రవర్తించి, సామాన్యుడికి వినోదం అందాలంటూ నానా యాగీ చేశారు. ఆ టైమ్‌లో నాగార్జున సినిమా విడుదలవుతుండగా.. ఓ రిపోర్టర్‌లో ఈ టికెట్ల ధరలతో మీకు ఇబ్బంది లేదా? అంటే నాకేం ఇబ్బంది లేదు.. నా సినిమాకు ఆ టికెట్ల ధరలు ఓకే అంటూ.. ఇండస్ట్రీ అంతా ఇబ్బంది పడుతున్న సమయంలో నా దారి నాదే అనేలా స్పందించారు. ఇప్పుడదే వీడియోను నెటిజన్లు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అంతేకాదు

# తొలినాళ్లలో ఎంతో కష్టపడాల్సి వచ్చింది: త్రిప్తి



'యానిమల్' సినిమాలో నటించి విశేష క్రేజ్ సొంతం చేసుకున్నారు త్రిప్తి డిమ్రి. తన అందచందాలతో యూత్ ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' అంటూ విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తనకు నటన గురించి ఏం తెలియదన్నారు.

చదువులో రాణించలేకపోయాను. దీంతో మోడలింగ్ వైపు రావాలని నిర్ణయించుకున్నా. ఈ విషయం నా తల్లిదండ్రులకు చెబితే వారు అంగీకరించలేదు. అయినా పట్టుదలతో అడుగుపెట్టాను. ఇండస్ట్రీలోకి వచ్చిన తొలినాళ్లలో ఫొటోగ్రఫీ డైరెక్టర్, పాయింట్ ఆఫ్ వ్యూ షాట్ అంటే ఏంటో తెలియదు. అప్పటికి నేను నటనలో కనీసం ఓనమాలు కూడా నేర్చుకోలేదు. విభిన్నంగా ప్రయత్నించాలనుకున్నా. తోటి నటీనటులతో కలిసి ప్రతీ సన్నివేశాన్ని చర్చించేదాన్ని. ఇక్కడికి వచ్చి సరైన నిర్ణయం తీసుకున్నానా అని ఎన్నోసార్లు ఆలోచించాను. 'లైలా మజ్నూ' సమయంలో సెట్స్‌లో ప్రతిరోజూ ఏడ్చేదాన్ని. వాళ్లు చెప్పే భాష నాకు అర్థమయ్యేది కాదు. ఇంటికెళ్లి పాత్ర డైలాగులు ప్రాక్టీస్ చేసేదాన్ని' అంటూ కెరీర్ ప్రారంభ రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం త్రిప్తి మూడు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనీస్ బజ్మీ దర్శకత్వంలో కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. విద్యాబాలన్, మాధురీదీక్షిత్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ ఏడాది దీపావళికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు 'ధడక్ 2' లోనూ త్రిప్తి కనిపించనున్నారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154